ప్రజాశక్తి
గురువారం 02 నవంబర్ 2023 5
కర్నూలు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎఐటియుసి నాయకులు మునెప్ప

22 మండలాల్లోనే కరువు

- జిల్లా నుంచి 28 మండలాల ప్రతిపాదన - తీవ్ర వర్షాభావం ఉన్నా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో 28 మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపగా వాటిలో నాలుగు మండలాలను మినహాయించి 22 మండలాలను కరువు మండలాలు, మరో రెండు మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు...

ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. ఆ మేరకు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో 22 మండలాలను కరువు మండలాలుగా, మరో రెండు మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. కర్నూలు జిల్లాలో 28 మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపగా వాటిలో నాలుగు మండలాలను కరువు మండలాల జాబితా నుంచి మినహాయించారు. ఆలూరు, ఆస్పరి, సి.బెళగల్, చిప్పగిరి, దేవనకొండ, గోనేగండ్ల, గూడూరు, హాలహర్వి, హొళగుంద, కల్లూరు, కోడుమూరు, కోసిగి, కౌతాళం, కర్నూలు అర్బన్, మద్దికెర, మంత్రాలయం, నందవరం, ఓర్వకల్లు, పత్తికొండ, పెద్దకడబూరు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు కరువు మండలాలుగా ప్రకటించారు. ఆదోని, కృష్ణగిరి మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. మిగిలిన మండలాల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ వాటిని విస్మరించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు కాగా అక్టోబర్ నెలలో చినుకు జాడ లేదు. వంద శాతం లోటు వర్షపాతం నమోదైంది. భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయాయి. పంటలు పూర్తిగా ఎండిపోయాయి. దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జిల్లా వ్యాప్తంగా సాధారణ వర్షపాతం కన్నా 75 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జిల్లా సగటున 116.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా కేవలం 29.3 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. జిల్లాలోని 26 మండలాల్లో 24 మండలాల్లో 50 శాతం కన్నా లోటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చిప్పగిరి మండలంలో 99 శాతం లోటు వర్షపాతం ఏర్పడింది. 84.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా కేవలం 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. నందవరం మండలంలో 51 శాతం లోటు వర్షపాతం ఏర్పడింది. మంత్రాలయం మండలంలో 68 శాతం, ఎమ్మిగనూరులో 75 శాతం, కౌతాళంలో 46 శాతం, హోళగుందలో 70, పత్తికొండలో 71 శాతం, ఆదోనిలో 58 శాతం, ఆస్పరిలో 93 శాతం, హాలహర్విలో 96 శాతం లోటు వర్షం కురిసింది. ఓర్వకల్లు మండలంలో 77 శాతం, పెద్దకడబూరులో 86 శాతం, కర్నూలు అర్బన్ 58 శాతం, కల్లూరులో 38 శాతం, కోసిగిలో 81 శాతం, సి.బెళగల్‌లో 92 శాతం, గూడూరులో 87 శాతం, కర్నూలు రూరల్‌లో 75 శాతం లోటు వర్షపాతం ఏర్పడింది. కోడుమూరు మండలంలో 51 శాతం, గోనేగండ్లలో 89 శాతం, ఆలూరులో 89 శాతం, దేవనకొండలో 71 శాతం, కృష్ణగిరిలో 78 శాతం, వెల్దుర్తిలో 86 శాతం, మద్దికెరలో 96 శాతం, తుగ్గలి మండలంలో 73 శాతం లోటు వర్షం కురిసింది. వర్షాభావం ప్రభావం సాగుపై పడింది. కర్నూలు జిల్లాలో ప్రధాన పంటగా ఉండే పత్తి సాధారణ సాగు 6,25,067.5 ఎకరాలు కాగా 4,55,577.5 ఎకరాల్లో సాగు చేశారు. వర్షం లేకపోవడం వల్ల ఇప్పటికే పలు ప్రాంతాల్లో పత్తి చెట్లు ఎండిపోయాయి. వేరుశనగ సాధారణ సాగు 1,66,407.5 ఎకరాలు కాగా 97,447.5 ఎకరాల్లో విత్తనాలు వేశారు. వరి సాధారణ సాగు 32,272.5 ఎకరాలు కాగా 16,510 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. కంది సాధారణ సాగు 59,822.5 ఎకరాలు కాగా 47925 ఎకరాల్లో విత్తనాలు విత్తారు. ఉల్లి సాధారణ సాగు 38,582.5 ఎకరాలు కాగా 25,095 ఎకరాలు మాత్రమే సాగు చేశారు. కర్నూలు జిల్లాలో వర్షాభావం ఏర్పడటంతో సాగు చేసిన పంటలు కూడా ఎండిపోయాయి.

బీడుబారిన భూమి..ఆందోళనలో రైతు (ఫైల్)

'మహాపడావు'ను జయప్రదం చేయండి

- కార్మిక, రైతు సంఘాల పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 27, 28 తేదీలలో కార్మిక, రైతు సంఘాలు తలపెట్టిన మహాపడావు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కర్నూలు నగరంలోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో కార్మిక, రైతు సంఘాల సమావేశం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్‌రాధాకృష్ణ, అంజిబాబు, ఐఎన్‌టిసి జిల్లా కార్యదర్శి బతకన్న ,ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి నాగన్న , ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి నాగన్న ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం, కేతవరంరామకృష్ణ, రైతు కూలి సంఘం నాయకులు వెంకటేష్, వెంకటస్వామి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలన్నారు. స్వామినాథన్ సిఫారసును అమలు చేయాలని, విద్యుత్ సంస్కరణలను ఆపాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, రైతన్న పోరాటం సందర్భంగా రైతులను వాహనంతో తొక్కించి చంపిన బిజెపి ఎంపి కొడుకును అరెస్టు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈనెల 27, 28 తేదీలలో కార్మిక, రైతు సంఘాలు తలపెట్టిన మహాపడావు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 6న జర్నలిస్టుల పైన, ప్రజాతంత్ర వాదుల పైన కేంద్ర ప్రభుత్వం అనుసరించిన అక్రమ అరెస్టులకు, దాడులకు వ్యతిరేకంగా ధర్నాలు నిర్వహించాలన్నారు. ఏడవ తేదీ ఉదయం 10 గంటలకు కర్నూలులోని ఎస్‌ఆర్‌టియు భవన్‌లో జిల్లా సదస్సు నిర్వహించాలని తీర్మానించారు. ఉద్యోగ, కార్మిక రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కరువు మండలాల ప్రకటనను
పునఃపరిశీలించాలి

- ప్రభుత్వానికి ఎపి రైతు రైతు సంఘం సూచన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లాలో అన్ని మండలాలలో కరువు పరిస్థితులు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 27 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. కరువు మండలాల ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం ఏ కొలబద్దలను ప్రామానికంగా తీసుకుందో వెల్లడించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ డిమాండ్ చేశారు. అన్ని మండలాలలో కరువు పరిస్థితులు ఉంటే తుగ్గలి, ఆదోని,కర్నూలు, క్రిష్ణగిరి మండలాలను ప్రకటించక పోవడం సోచనీయమన్నారు. ఆదోని, తుగ్గలి మండలాలు వర్షాలు లేకపోవడం వలన పంటలన్నీ ఎండిపోయాయని కొన్ని పంటలు చేతికి రావని రైతులు తొలగించారన్నారు. అటువంటి మండలాలను కూడ కరువు మండలాలుగా ప్రకటించకపోవడం ఆశ్చర్యమేస్తున్నదని పేర్కొన్నారు. కర్నూలు మండలంలో కొంత భాగానికి తుంగభద్రానది ప్రవాహం వలన నీరు అవకాశం ఉన్న ఉల్చాల,రేమట తదితర గ్రామాలలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నాయన్నారు. తుగ్గలి, ఆదోని, క్రిష్ణగిరి, కర్నూలు మండలాలను కూడాకరువు మండలాలుగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అజరామరం... అమరజీవి త్యాగం

- పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అజరామరమని, ఆయన స్ఫూర్తితో పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్‌జి. సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఇంఛార్జి డిఆర్‌ఒ మల్లికార్జునుడు, జిల్లా పరిషత్ సిఇఒ నాసరరెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అజరామరమని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అని కర్నూలు నగర మేయర్ బివై. రామయ్య కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నగర మేయర్ బివై.రామయ్య , నగర పాలక కమీషనర్ ఎ.భార్గవ్ తేజ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మేయర్ రామయ్య మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆంధ్రరాష్ట్రం1953 అక్టోబరు 1వ తేదిన ఏర్పాటైనప్పటికీ పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం వల్ల ఏర్పడిన భాషా ప్రయుక్త రాష్ట్రంగా 1956 నవంబరు 1న ఏర్పాటయిందని, ఈ సందర్భంగా వారిని గుర్తుచేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాంటి నాయకులను ఈ తరం ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

అసైన్‌మెంట్ ద్వారా పేదలకు భూమి పంచాలి

- కర్నూలు ఆర్‌డిఒకు సిపిఎం వినతి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

సి బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 2 నుండి 666 వరకు, సర్వే నంబర్: 538 నుండి 558 వరకు గల భూములను సర్వే చేసి నిరుపేదలకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.గౌస్‌దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్‌కు వారు వినతి పత్రం సమర్పించారు. సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 2 నుండి 666 వరకు అలాగే సర్వేనెంబర్ 538 నుండి 558 వరకు గల భూమిలో ప్రభుత్వ, బంజరు, అసైన్డ్ భూములు ఉన్నాయన్నారు. ఆ భూములను సలీం శంకర్, ఇదురూష్‌బాషా, విజయల్‌రెడ్డి, మరికొందరు వ్యక్తుల పైన బినామీ పేర్లతో సాగు చేసుకుంటున్నారన్నారు. ఆ భూముల్లో ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు వివిధ రకాల పండ్ల తోటలను రోడ్డు మార్గాల గుండా వేశారని పేర్కొన్నారు. భూములు మధ్యలో ఖాళీగా వదిలేసి ఈ భూములు మొత్తం మావేనంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. గ్రీన్ కో కంపెనీ గాలి మరల ఫ్యాన్ల నిర్మాణం చేపడుతుంటే వారికి అవసరమైన మట్టి, మొరసు వంటివి ఈ భూముల్లోనే తవ్వుకొని వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. పార్టీ బృందంగా వెళ్లి తవ్వేసిన మట్టి ప్రాంతాలను పరిశీలన చేసిన తర్వాత మైనింగ్ అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలన చేసి ప్రభుత్వ భూములు అక్రమంగా తవ్వకాలు చేస్తున్నారని వారికి జరిమానా విధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అర్హులైన పేదలకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూమిని పంచాలన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉపాధి పనులు ప్రారంభించాలి

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వలసల నేపథ్యంలో కూలీలకు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధికారులతో పలు అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆలూరు, గోనెగండ్ల, సి.బెళగల్, మద్దికెర, కోడుమూరు, పెద కడుబూరు మండలాల్లో కూలీలకు తక్కువగా పనులు కల్పించారన్నారు. కూలీలకు ఎక్కువగా పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎంపిడిఒలను, ఎపిఒలను, ఎపిఎం లను ఆదేశించారు. హౌసింగ్‌కు సంబంధించి బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి బేస్మెంట్ లెవెల్ స్థాయికి ఆదోని, కర్నూలు, కోడుమూరు, గూడూరు అర్బన్, నందవరం మండలాలు జీరో పురోగతి నమోదు చేశారన్నారు. జగనన్నకు చెబుదాంకు వచ్చిన అర్జీలలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఆదోని, హౌసింగ్ డిఇ పత్తికొండ, అసిస్టెంట్ డైరెక్టర్, వ్యవసాయ శాఖ, ఎమ్మిగనూరు కార్యాలయాలకు సంబంధించి చాలా కేసులు రీఓపెన్ అయ్యాయని, రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ రీ సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ ఇంకా 54 గ్రామాల్లో పూర్తి అవ్వాల్సి ఉందన్నారు. నవంబర్ 15 నాటికి విలేజ్ సెక్రెటరీ, వీఆర్వో లాగిన్‌లలో డేటా ఎంట్రీ పూర్తి అవ్వాలని సిసిఎల్ఎ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

సర్దార్ బాష భౌతికి కాయానికి నివాళ్లు అర్పిస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

సర్దార్‌బాష మృతి కార్మికులకు తీరని లోటు

ప్రజాశక్తి-కర్నూల్ కార్పొరేషన్

ఎపిఎస్‌ఆర్‌టిసిలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజనల్ మాజీ అధ్యక్షులు సర్దార్ బాష మృతి ఆర్‌టిసి కార్మికులకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు అన్నారు. ఆర్టీసీ కర్నూల్–1 డిపోలో ఎడిసి గా పనిచేస్తున్న సర్దార్ బాష అనారోగ్యంతో బుధవారం ఉదయం 6 గంటలకు మరణించారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి సందర్శించి సంతాపం తెలిపారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె. దివాకర్, సిఐటియు సీనియర్ నాయకులు బి.రామాంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి. అంజిబాబు ఉన్నారు. వారు మాట్లాడుతూ 1987లో ఆర్టీసీలో డ్రైవర్ గా చేరిన సర్దార్ బాష మొదటి నుండి సిఐటియు అనుబంధ సంఘ ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యకర్తగా ఉన్నారన్నారు. డ్రైవర్ గా ఆర్టీసీలో ఉద్యోగిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన ప్రమోషన్ మీద ఎడిసిగా కర్నూలు –1 డిపోలో పనిచేస్తున్నట్లు తెలిపారు. 23 రోజులు పాటు జరిగిన ఆర్టీసీ సమ్మెలో కీలకమైన పాత్ర పోషించినట్లు తెలిపారు. కార్మికునికి ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారం చేయడానికి అంకితభావంతో కృషి చేసేవారని అన్నారు. సర్దార్ బాష మృతి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్‌కు అట్లాగే ఆర్టీసీ కార్మికులకు తీరని లోటని వారన్నారు. ఈ సందర్భంగా సర్దార్ బాష కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బురాన్‌దొడ్డి ఎహెచ్‌ఎకు విఎగా పదోన్నతి

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని బురాన్ దొడ్డి సచివాలయంలో ఎహెచ్ఎగా పనిచేస్తున్న రామకృష్ణ పశుగనాభివృద్ధి విఎగా పదోన్నతి పొందారు. బుధవారం కొత్తకోట పశువైద్య శాలలో వైద్యులు సుంకన్న సమక్షంలో విధుల్లో బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో 32 మందికి పదోన్నతి రాగా సి.బెళగల్ మండలంలో రామకృష్ణకు దక్కడం హర్షం వ్యక్తం చేశారు.

యువతకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు పెంచాలి

డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవంలో నాయుకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత రాజ్యాంగంలోని ప్రతి పౌరుడికి బతికే హక్కు, విద్య ఉపాధి ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్ అన్నారు. బుధవారం కర్నూలు జోరాపురం మాలగేరి సెంటర్లో డివైఎఫ్ఐ ఓల్డ్ సిటీ కార్యదర్శి వలి అధ్యక్షతన జోరాపురం కమిటీ అధ్యక్షులు శేఖర్ జెండావిష్కరణ చేశారు. నగేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం భారత రాజ్యాంగం లోని ప్రతి పౌరుడికి బతికే హక్కు కోసం అందరికీ విద్యా .అందరికీ ఉపాధి ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని కోరుతూ 1980వ సంవత్సరం నవంబర్ 1 ,2, 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రం లుధియానా నగరంలో డివైఎఫ్ఐని దేశ నలుమూలల నుండి వచ్చిన ఆనాటి యువతి, యువకులు ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు అవిశ్రాంతంగా పోరాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ 43 సంవత్సరాల కాలంలో భారతదేశంలో ఘనమైన చరిత్రను నిర్మించిందని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన కేంద్రాలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. ఉన్న దేశీయ చిన్న చిన్న పరిశ్రమలు మూతపడేలాగా చేయడం వల్ల 6 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయని తెలిపారు. కేంద్రంలో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా, రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. యువతను పోరాటంలోకి రాకుండా డ్రగ్స్ మత్తు ,వైన్ అశ్లీలత వైపు మళ్లిస్తున్నారని అన్నారు. ఇలాంటి సందర్భంలో హక్కులకోసం యువత ఐక్యంగా పోరాడాలన్నారు. డివైఎఫ్ఐ నాయకులు మధు, శేఖర్ ,నాగరాజు, మహేష్, అఖిల్ ,అనిల్, పాల్గొన్నారు. సుందరయ్య జంక్షన్‌లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వై నగేష్ డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. జిల్లా నాయకులు శంకర్, రంగప్ప, నాయకులు. ఆజాద్ ,తిమ్మప్ప ,వీరేష్, శేఖర్, సోమన్న ,రాజు, మునిస్వామి పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ జెండాను ఎగురవేస్తున్న శిరీష

ఇవిఎం గోడౌన్ భద్రతను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఇవిఎం గోడౌన్‌ను జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ బుధవారం తనిఖీ చేసి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ...నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఇవిఎం గోడౌన్ పరిసర ప్రాంతంలోకి అనుమతి లేనిదే ఎవ్వరినీ అనుమతించరాదని సంబంధిత పోలీసు అధికారులకు, విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్ పాల్గొన్నారు.

3న దేవనకొండలో స్పందన

కర్నూలు కలెక్టరేట్ : ఈనెల3న దేవనకొండ మండలలో జగనన్నకు చెబుదాం–స్పందన నిర్వహి స్తున్నట్లు కలెక్టర్‌జి.సజన తెలిపారు. దేవనకొండ ఎంపిడిఒ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరిస్తామన్నారు.

అసమానతలు లేని సమాజ నిర్మాణమే సిపిఎం ధ్యేయం

సామాజిక న్యాయం బిజెపి, ఆర్ ఎస్ ఎస్ విధానం పై సిపిఎం బుక్ లెట్ విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : అసమానతలు లేని సమాజ నిర్మాణమే సిపిఎం ధ్యేయమని, సమస్యలపై ప్రజలను ప్రశ్నించే వాళ్ళుగా తయారు చేయడంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల నుండి బస్సు జాత సాగుతున్నదని, నవంబర్ 15న లక్ష మందితో విజయవాడలో ప్రజారక్షణభేరీని మోగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయి తెలిపారు. బుధవారం కర్నూలు సుందరయ్య భవన్‌లో సిపిఎం ప్రజా రక్షణ యాత్ర సందర్భంగా ముద్రించిన సామాజిక న్యాయం బిజెపి ఆర్ఎస్ఎస్ విధానం అనే బుక్ లెట్‌ను గౌస్ దేశాయ్, కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, బి.రామాంజనేయులు, జి. రామకృష్ణ, కెవి.నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.ఆనంద్ బాబు, సి.గురు శేఖర్, వై.నగేష్ లు విడుదల చేశారు. డి.గౌస్ దేశాయి, ఎండి .ఆనంద్ బాబు మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత లౌకిక రాజ్యాంగం, మనువాద, మత ఉన్మాద పాలకుల కారణంగా రోజురోజుకు ధ్వంసమవుతోందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడి ఎస్సీ ,ఎస్టీ ,రిజర్వేషన్లు ప్రైవేట్ రంగంలో కూడా అమలు చేసే విధంగా మరింత ఒత్తిడి పెంచాలన్నారు. అట్రాసిటీ చట్టాన్ని పక డ్బందీగా అమలు చేయడంతో పాటు 41సిఆర్‌పిసి కింద బెయిల్ ఇవ్వడాన్ని నిరాకరించా లన్నారు. కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలపై దాడి, దౌర్జన్యం చేసిన వ్యక్తుల ఆస్తులను జప్తు చేసి బాధితులకు సహకారం అందించే కొత్త చట్టాలను తీసుకురావాలన్నారు. ఈనెల15న విజయవాడలో జరిగే ప్రజారక్షణభేరీలో దళితులు, గిరిజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

బుక్ లెట్‌ను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

రూ .40 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ 29వ వార్డులో సంగాల సుదర్శన్ రెడ్డి నగర్, సొసైటీ కాలనీ వాసునగర్లలో దాదాపు రూ.40 లక్షల వ్యయంతో తాగునీటి సరఫరా పైపులైన్‌కు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగాల సుదర్శన్ రెడ్డి, కార్పొరేటర్లు శ్వేతా రెడ్డి, దండు లక్ష్మి కాంత రెడ్డి, నారాయణ రెడ్డి, వైసిపి నాయకులు పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, పిడి బాషా, ఉస్సెనాలం, ఉలిండకొండ రమణారెడ్డి, ఏద్దుల శివారెడ్డి, పెద్ద టేకూర్ హనుమంత రెడ్డి, బాల చంద్రా రెడ్డి, సాయి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మన ఆంధ్రప్రదేశ్

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

త్యాగానికి ప్రతీక మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని,అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే తొలి భాషా ప్రయుక్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావమని లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం వెంకటరమణ కాలనీ మొదటి లైన్‌లోని నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ సభ్యులు, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలను అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని, తెలుగువారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములును నేటితరం యువత గుర్తుంచుకోవాలన్నారు. కులమత, రాజకీయ ,ప్రాంతీయ భావాలకు అతీతంగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనదిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ అధ్యక్షురాలు లయన్ రాయపాటి నాగలక్ష్మి, లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆలూరులో జెండాను ఆవిష్కరిస్తున్న మైనా

టెక్స్‌టైల్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఉద్యమం

- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ - డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉద్యమించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ కోరారు. బుధవారం పట్టణంలోని డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివైఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్ అధ్యక్షత వహించారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డివైఎఫ్ఐ నేడు దేశంలోనే 2.10 కోట్ల సభ్యత్వంతో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందని తెలిపారు. యువతకు ఉపాధి కావాలంటూ అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించినట్లు చెప్పారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరులైన ఘనమైన చరిత్ర కలిగిన సంఘం డివైఎఫ్ఐ అని తెలిపారు. నాయకులు రవి, భాస్కర్, ఉపేంద్ర, నాగరాజు, శ్రీకాంత్, వారి, వివేక్ పాల్గొన్నారు. **ఆలూరు**లోని మేనేజ్‌మెంట్ హాస్టల్ ఆవరణలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైనా జెండాను ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్ అధ్యక్షత వహించారు. డివైఎఫ్ఐ నాయకులు రహమాన్, బసవరాజు, బీరప్ప, కార్తీక్ పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

సంక్షేమ పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే

గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని మదిరె గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని, సమస్యలు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఒ గీతావాణి, సర్పంచి నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ నాగ మల్లయ్య, హౌసింగ్ బోర్డు అధికారి తిక్కన్న, ఎంపిటిసి మాదేవి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, ఎపిఒ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు రామలింగేశ్వర యాదవ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, సీనప్ప, దేవేంద్ర, హనుమంతు, తిక్కన్న, అంజి, శంకర్, గిడ్డయ్య, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధమైన అభివృద్ధి లక్ష్యం

- ఎమ్మెల్యే ఎర్రకోట - రోడ్డు స్థల పరిశీలన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రణాళికబద్ధమైన అభివృద్ధి వైసిపి ధ్యేయమని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తెలిపారు. పట్టణంలో వెంకటాపురం కాలనీ నుంచి మిలిటరీ కాలనీ మీదుగా కోసిగి రోడ్డు వరకు రోడ్డు వేసేందుకు అధికారులతో కలిసి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. గత కొంత కాలంగా పెండింగ్ ఉన్న రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ రోడ్డు ఏర్పాటయితే పట్టణ ప్రజలకు రాకపోకలు సజావుగా సాగుతాయి. దీనికి సంబంధించిన రోడ్డు మ్యాప్, స్థలాన్ని పరిశీలించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, కమిషనర్ గంగిరెడ్డి టిపిఒ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు రావూస్‌లో 'ఆఫ్ క్యాంపస్' నియామకాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కరపత్రాలను విడుదల చేస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో గురువారం హెట్రో డ్రగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వారితో 'ఆఫ్ క్యాంపస్' నియామకాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఈ నియామకాలకు ఏదైనా డిగ్రీ, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఐటిఐ ఫిట్ మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన వారు అర్హులని తెలిపారు. పట్టణ, గ్రామీణ పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత పాల్గొనాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇర్ఫాన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసే వరకు ఉద్యమం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - ఆదోని

కడప స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే వరకు ఉద్యమం కొనసాగిద్దామని వక్తలు తెలిపారు. బుధవారం వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదోనిలోని శ్రీమంగళ ఆంజనేయ స్వామి కల్యాణ మండపంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షబ్బీర్ బాష, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, టిడిపి సీనియర్ నాయకులు గుడిసె కృష్ణమ్మ, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, ఆర్‌సిసి రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జనసేన పార్టీ పట్టణ నాయకులు పులి రాజు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు చెన్నకేశవులు, సిపియుఎస్ఐ జాతీయ కార్యదర్శి కోదండ, ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు దేవదాస్, ఎస్‌టియు డివిజన్ అధ్యక్షులు వీర చంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయి మాట్లాడారు. కరువు, కాటకాలకు నిలయమైన రాయలసీమ జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు గడుస్తున్నా రాయలసీమ జిల్లాల్లో కనీసం 5 వేల మందికి ఉపాధి చూపే ఒక్క పరిశ్రమ కూడా లేకపోవడం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. యువత ఉద్యోగావకాశాలు పొందాలంటే పరిశ్రమల ఏర్పాటుతోనే సాధ్యమని తెలిపారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రాయలసీమ విద్యార్థులు, యువకులు, ప్రజలు కలిసికట్టుగా ఉద్యమించాలని కోరారు. ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. లాభాల బాటలో నడుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, మాలమహానాడు జిల్లా నాయకులు సాయిరామ్, నరేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, వైఎస్ఆర్ఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగప్ప, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు బెస్త సూర్య, డిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, ఎఐకెఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ రెడ్డి, మాజీ ఎంపిపి మురళీ మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతోందని, దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తోందని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ఈనెల 8న జరిగే విద్యాసంస్థల బంద్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి దస్తగిరి, పిడిఎస్ఒ జిల్లా కన్వీనర్ తిరుమలేష్, బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్, ఎఐఎస్ఎ జిల్లా నాయకులు అనిల్, ఎఐవైఎఫ్ మండల కార్యాదర్శి అంజిత్ కుమార్ మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయకుండా, రాష్ట్రంలో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు పూనుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ఈ మూడు పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరారు. ప్రజా నాట్య మండలి కార్యదర్శి షేక్షావలీ, ఇన్సాన్ కమిటీ నాయకులు షాషావలీ, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు లక్ష్మీ నారాయణ, వీరేంద్ర, పవన్, నరేష్, సాయి, కిరణ్, కిశోర్, యోహాను, నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

రబీ సాగు ప్రశ్నార్థకమే..?

- అదును దాటిన శనగ విత్తు

- కొనుగోలు చేసిన విత్తనాలను అమ్ముతున్న రైతులు

ప్రజాశక్తి - ఆస్పరి

విత్తనాలను అమ్ముతున్న రైతులు

వర్షాభావ పరిస్థితులతో రబీ సాగు ప్రశ్నార్థకంగా మారింది. గత రెండు నెలలుగా వర్షం కురవకపోవడంతో రబీ పంటలు సాగు చేసుకోలేక రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. నల్లరేగడి భూముల్లో రబీలో శనగ, వాము పంటలు వేసుకునేందుకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి భూములను చదును చేసి పంట సాగుకు సిద్ధం చేశారు. సాధారణంగా సెప్టెంబర్‌లో వాము, అక్టోబర్‌లో శనగ పంటలు సాగు చేయాల్సి ఉండగా వర్షాలు రాకపోవడంతో సాగుకు నోచుకోలేదు.

కొనుగోలు చేసిన శనగ విత్తనాలు అమ్ముతున్న రైతులు

ఆస్పరి మండలంలో రబీలో ప్రధానంగా శనగ పంట సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుంది. మండల వ్యాప్తంగా 20 వేల ఎకరాలకు పైగానే శనగ సాగు జరుగుతుంది. ప్రభుత్వం కూడా శనగ పంట సాగు చేసే రైతులకు సబ్సిడీ విత్తనాలను కూడా అందించింది. వ్యవసాయ శాఖ 5,800 క్వింటాల్ల విత్తనాలు రైతులకు పంపిణీ చేసింది. క్వింటా రూ.8,100 కాగా ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో క్వింటా రూ.4,860లకు రైతులు కొనుగోలు చేశారు. విత్తు అదును దాటడంతో రైతులు ఇంట్లో ఉన్న శనగ విత్తనాలు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కొంతమంది శనగ పంట సాగుకు తెచ్చిన అప్పులకు జమ అవుతుందన్న ఆలోచనతో అమ్ముకుంటున్నారు. మరి కొంతమంది రైతులు పంట సాగుకు సిద్ధం చేసుకున్న విత్తనాలను అమ్ముకుని వలస వెళ్తున్నారు. రబీ సాగు లేకపోవడంతో నల్లరేగడి భూములు ఎడారిని తలపిస్తున్నాయి.

వర్షాలు కురవకపోవడంతో శనగలను అమ్ముతున్నాం

- పల్లిదొడ్డి శాంతప్ప, రైతు, ఆస్పరి గ్రామం.

18 ఎకరాల్లో శనగ సాగు చేయాలని క్వింటా రూ.4,860 చొప్పున 9 క్వింటాళ్లకు రూ.43,740లతో శనగ విత్తనాలు కొనుగోలు చేశాను. సకాలంలో వర్షాల్లేక అదును తప్పడంతో శనగలు పురుగు పడుతాయన్న ఉద్దేశంతో ప్రభుత్వం అందించిన శనగలను వ్యాపారులకు అమ్ముతున్నాం.

సైన్స్ పట్ల అవగాహన అవసరం

- ఎంఇఒలు రామాంజనేయులు, నీలకంఠ

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంఇఒ-1 రామాంజనేయులు, ఎంఇఒ-2 నీలకంఠ, జెవివి కోఆర్డినేటర్ కె.విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో గోడపత్రికలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్‌పై అవగాహన, అభిరుచి పెంపొందించేందుకు జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి ఈనెల 10న, మండల స్థాయి 30న, జిల్లాస్థాయి డిసెంబర్ 17న, రాష్ట్రస్థాయి జనవరి 27, 28న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు గుమ్మల బాబు, అబ్దుల్ సలీం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంఇఒలు

పంట నష్ట పరిహారం విడుదల చేయాలి

- మరణించిన వారి కుటుంబాలకు బీవీ పరామర్శ

ప్రజాశక్తి - నందవరం

మండలంలో అనావృష్టి వల్ల వర్షాల్లేక ఎండిన పత్తి పంటలను పరిశీలించి, రైతుల గోడును విని వైసిపి ప్రభుత్వం ప్రతి ఎకరాకూ నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని నాలుగు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే బీవీ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా నందవరంలో టిడిపి యువ నాయకులు, దేశాయి నెట్‌వర్క్ అధినేత గురురాజ్ రావు దేశాయి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాగునీరందించ మంటే రైతులు దగ్గర రూ.వేలు డబ్బులు తీసుకోవడం సిగ్గుచేటని తెలిపారు. చంద్రబాబు వస్తే వర్షాలు రావన్న ముఖ్యమంత్రి జగన్, నేడు వర్షాల్లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే బటన్ నొక్కి వర్షాలు తెప్పించాలని ఎద్దేవా చేశారు. నందవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త గడ్డం నాగన్న అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకొని స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఒక వైద్యునిగా ఆయనకు సూచనలు, సలహాలు అందించారు. మాచాపురం గ్రామంలో పర్యటించి టిడిపి కార్యకర్త హనుమంతు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందడంతో స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం ఇబ్రహీంపురం, కొట్టాల గ్రామాల్లో పర్యటించి 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ'లో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, నాగరాజు గౌడ్, కాసీం వలీ, గజేంద్ర రెడ్డి, రైస్ మిల్ నారాయణరెడ్డి, ధర్మపురం గోపాల్, చిన్న రాముడు, శంకరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, దావీదు, బాలరాజు, షరీఫ్, రామన్న గౌడ్, మస్తాన్, బోయ వీరేష్, ఐ టిడిపి వీరేష్, మిట్టా సోమాపురం వీరేష్, డబ్బా ఈరన్న, రాఘవ రెడ్డి, తులసి, సాధిక్, రాము పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

పంటలు రాక రైతుల వలసలు

- రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..?

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి -పెద్దకడబూరు

రాష్ట్రంలో వర్షాలు కురవక, సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని, పనుల్లేక రైతులు వలసలు వెళ్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వైసిపి ప్రభుత్వాన్నిఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. బుధవారం పెద్దకడబూరు మండలం తారాపురం, రంగాపురం, చిన్నకడబూరు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ' నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీ నరవ రమాకాంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా శ్రీతారాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలకు మంచి జరగాలంటే ఒక్క టిడిపితోనే సాధ్యమని తెలిపారు. రానున్న రోజుల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గ బాధ్యులు లక్ష్మన్న, జనసేన కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ఆర్‌టిఎస్ కన్వీనర్ దశరథ రాముడు, బీసీ సాధికారిక రాష్ట్ర సభ్యులు కురువ మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, తలారి అంజి, భరత్ కుమార్ స్వామి, చిన్నతుంబలం వీరేష్ గౌడ్, శివ, బొగ్గుల నరసన్న, ప్రవీణ్, సుధా, చిన్నకడబూరు నరసన్న, రంగాపురం మహాదేవ, నల్లారెడ్డి, బసలదొడ్డి కృష్ణ, చిన్న పాల్గొన్నారు.

ప్రజలకు వైసిపి వైఫల్యాలను వివరిస్తున్న తిక్కా రెడ్డి

మిరపపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని అలారుదిన్నె, కుంకనూరు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మిరప పంటలో వచ్చే తెగుళ్లు, పురుగుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఎఒ సురేష్ బాబు మిరప పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సస్యరక్షణ చర్యల్లో భాగంగా తామర పురుగులు, తెల్ల దోమ ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. వీటి నివారణకు ఐపిఎంలో భాగంగా ఎకరాకు 40 పసుపు రంగు అట్టలను, 30 నీలిరంగు అట్టలను, 30 తెలుపు రంగు అట్టలను, పంట పొలాల్లో పెట్టుకోవాలని తెలిపారు. ఎఇఒ జయరాం, హెచ్ఇఒ నాగ సునీల్ కుమార్, విహెచ్ఎ మునిస్వామి పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యపై ఎఒ విచారణ

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని వగరూరు గ్రామంలో అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న దళిత రైతు ఆనందరాజు మృతిపై ఎఒ జీరా గణేష్ విచారణ చేపట్టారు. బుధవారం ఆనందరాజు కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు పూర్తిగా దెబ్బతినడంతో బ్యాంకులో తీసుకున్న రుణం రూ.2 లక్షలతో పాటు బయట వ్యక్తుల వద్ద తీసుకున్న రూ.6 లక్షలు మొత్తం సుమారు రూ.8 లక్షలు అప్పు మిగిలిందని తెలిపారు. ఐదేళ్లుగా సొంత పొలంలో మిరప, కౌలు భూమిలో పత్తి పంట వేశారని, వర్షాలు లేక పంటలు ఎండుతున్నాయని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వీరారెడ్డి, సర్పంచి లింగారెడ్డి కోరారు. ఎఇఒ నరసింహుడు, విఎఎ విజయ్ ఉన్నారు.

కర్ణాటక మద్యంపై ప్రత్యేక నిఘా

- సిఐ ఎరిషావలీ

ప్రజాశక్తి - కౌతాళం

కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని సిఐ ఎరిషావలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడారు. తుంగభద్ర నది తీరంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వారిపై దృష్టి సారించామన్నారు. మండలంలోని వల్లూరు గ్రామం దగ్గర గల తుంగభద్ర నది ఒడ్డున కోసిగి మండలం కడిదొడ్డి గ్రామానికి చెందిన గోతులదొడ్డి బెండప్ప, గౌడయ్యగారి తిమ్మయ్య కౌతాళం, కోసిగి మండలాలకు సరఫరా చేస్తున్న 15 బాక్సుల కర్ణాటక మద్యాన్ని, ఒక తెప్ప, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పంపిణీ

ప్రజాశక్తి -పెద్దకడబూరు

మండలంలోని ముచ్చిగేరి గ్రామంలో దీపం పథకం కింద మంజూరైన 45 మంది లబ్ధిదారులకు ఇండియన్ గ్యాస్ సిలిండర్లను బుధవారం సర్పంచి హనుమంతు పంపిణీ చేశారు. పేద మహిళలకు వంట చేసే సమయంలో ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందజేసినట్లు తెలిపారు. నాయకులు పురుషోత్తం గౌడ్, వైసిపి నాయకులు డీలర్ నాగప్ప, సురేష్, వీరేష్ ఆచారి, లక్ష్మన్న ఆచారి, ఉప సర్పంచి ఎల్లప్ప పాల్గొన్నారు.

సాధన చేసి లక్ష్యాలు సాధించాలి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

- మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విద్యార్థి దశలోనే ఉన్నతమైన ఆలోచనలు కలిగి కార్యాచరణ, సాధన చేసి లక్ష్యాలను సాధించాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని మున్సిపల్ గ్రౌండ్‌లో నెహ్రూ మెమోరియల్ స్కూల్, మున్సిపల్ స్కూల్ విద్యార్థులకు బాల్యవివాహాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలు చేస్తే జరిగే అనర్థాలను వివరించారు. తల్లిదండ్రులు బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. 18 ఏళ్ల వయసు వచ్చే వరకు అమ్మాయిలకు వివాహం చేయకూడదని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. మంచి ఆలోచనలు, అలవాట్లు విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని తెలిపారు. జీవితం ఆనందమయం కావాలంటే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. దేశ భవితకు ఆయువుపట్టుగా, బలమైన శక్తిగా విద్యార్థి దశలోనే ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఎంఇఒ శివరాములు, శ్రీనివాసులు, సిఆర్‌పిలు హుస్సేనప్ప, మల్లికార్జున, బీచుపల్లి పాల్గొన్నారు. **నందవరం**లో మద్యపానం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఎంపిడిఒ దశరథ రామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాఠశాల నుంచి నందవరం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ప్రధాన కూడలిలో నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ రఘువీర్, ఎంపిడిఒ దశరథ రామయ్య, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, ఎంఇఒ సుదర్శన్ రెడ్డి, ఎపిఎం వీరన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం, ఉపాధ్యాయులు ఈరన్న, ప్రసాద్, సిఆర్‌పిలు ఉరుకుందు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

డ్రెయినేజీ, సిసి రోడ్ల సమస్య తీర్చండి

- బీసీ కాలనీ వాసుల మొర

ప్రజాశక్తి - గోనెగండ్ల

డ్రెయినేజీ, సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం గోనెగండ్ల రెండో వార్డు బీసీ కాలనీలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. సాయంత్రం ఒంటెడుదిన్నె గ్రామంలో కొనసాగింది. వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలుకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. బీసీ కాలనీలో దశాబ్దాలుగా డ్రెయినేజీ, సిసి రోడ్లు లేక మురుగు కాలువల నీరు, వర్షాకాలంలో వర్షపు నీరు ప్రధాన రోడ్లపైనే పారుతోందని, బీసీ కాలనీలో డ్రెయినేజీ, సిసి రోడ్ల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ ఖాజీ-2 అబ్దుల్ జలీల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. 'గడపగడపకు'లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు గతంలో ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయించగా, ప్రస్తుతం రూ.40 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయిన వెంటనే గ్రామంలోని ఆయా వీధుల్లో గుర్తించిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తాను మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డిలాగా నిధులు లేకున్నప్పటికీ పనులకు భూమిపూజ చేసి టెంకాయ కొట్టి వదిలేసి రకం కాదని, టెంకాయ కొట్టి పనులు పూర్తి చేసే రకమని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.2.5 కోట్లతో జల జీవన్ మిషన్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంటింటికీ ఉచిత కుళాయి ద్వారా తాగునీటి సమస్య తీరుతుందన్నారు. వైసిపి నాయకులు టి.బందే నవాజ్, మన్సూర్, భాస్కర్ రెడ్డి, టి.మురళీ నాయుడు, టి.రవికుమార్ నాయుడు, దొరబాబు నాయుడు, గోవిందు, చికెన్ రాజా, బగిలి ఉస్మాన్, బగిలి రఫీ, పూజారి రంగస్వామి, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

కాలనీవాసులతో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

ఆదోనిని కరువు మండలంగా గుర్తించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోనిని కరువు మండలంగా ప్రకటించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు కోరారు. బుధవారం సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశులు, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, మండల అధ్యక్షులు శేఖర్, మండల కమిటీ సభ్యులు తిక్కన్న మాట్లాడారు. కర్నూలు జిల్లాలో మండలాలను కరువుగా ప్రకటించినప్పటికీ ఆదోని, క్రిష్ణగిరి మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించడం అన్యాయమని తెలిపారు. ఆదోని మండలంలో కరువు తీవ్రంగా నెలకొందని, పత్తి, మిరప, వేరుశనగ, కంది తదితర పంటలు పూర్తిగా ఎండిపోయాయని చెప్పారు. పత్తి పంట ఎకరాకు ఒక క్వింటా కూడా వచ్చే పరిస్థితి లేదని, వేరుశనగ రెండు క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. మిరప పంట పూర్తిగా ఎండిపోతోందని చెప్పారు. తక్షణమే ఆదోనిని తీవ్రమైన కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలని కోరారు. ఈనెల 6న తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ ధర్నాలో పాల్గొనాలని కోరారు.

పోరాటాల ఫలితం...

- కరువు మండలాల ప్రకటన

- సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్

ప్రజాశక్తి- దేవనకొండ

పోరాటాల ఫలితంగానే కరువు మండలాల ప్రకటన చేపట్టారని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, మండల నాయకులు అశోక్, సూరి, యూసుఫ్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరువు నెలకొందని, రైతుల డిమాండ్ మేరకు కరువు మండలాల ప్రకటన చేపట్టారని తెలిపారు. కరువుగా ప్రకటించాలని పోరాడిన రైతుల పోరాటానికి విజయం దక్కిందని, రైతులను ఆదుకునేందుకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈఏడాది ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుంచి అరకొర వర్షాలు కురిశాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో కనీసం 15 రోజులు కూడా వర్షాలు కురవలేదని చెప్పారు. రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. గతేడాది కరువు నుండి రైతులు ఇంకా కోలుకోవడం లేదని, ఈఏడాది కూడా కరువుతో భారీగా అప్పుల్లో కూరుకుపోయారని చెప్పారు. సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి చేసిన పోరాటం విజయవంతమైందని తెలిపారు.

కలిసికట్టుగా వైసిపిని తరిమి కొడదాం : జనసేన

ప్రజాశక్తి-ఆలూరు

సమావేశంలో మాట్లాడుతున్న వెంకప్ప

వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి వైసిపిని తరిమికొడదామని జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలో జరిగిన టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి సమావేశంలో వెంకప్ప మాట్లాడారు. రానున్న 2024 ఎన్నికల్లో వైసిపిని ఓడించడానికి జనసేన, టిడిపి నాయకులు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గతంలో చేసిన తప్పిదాలు మళ్లీ చేయకుండా గ్రూపు రాజకీయాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పోరాడదామని తెలిపారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ సుజాతమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున చౌదరి, జనసేన నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ రంజిత్ పాల్గొన్నారు.

యువత రాజకీయం ఎదగాలి : మాల మహానాడు

ఎమ్మిగనూరు : యువత రాజకీయంగా ఎదగాలని మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య తెలిపారు. బుధవారం మాల మహానాడు కార్యాలయంలో జై భీమ్ యువదళం జిల్లా అధ్యక్షులు నల్లన, కార్యదర్శులు బలరాముడు, రాముడు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల యువత చేరారు. కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల యువతకు రంగయ్య చేస్తున్న కార్యక్రమాలు నచ్చి, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి చేరినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడి న్యాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని చెప్పారు. యువదళం జిల్లా నాయకులు బలరాం, రాముడు, బోయ లోకేష్, ఖాసీం, రాంకోటి, మౌలాలి, లక్ష్మి కాంత్, రాజకుమార్, చాకలి మల్లికార్జున, వడ్డే రమేష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : DHONE
I.P.NO.30/2023

D.Pinjari Sulthan @ Dudekula Sulthan
age 51 years
S/o Pinjari Moulali
H.No.7-6, R/o Gudempadu (Village),
H/o Kambalapadu (Village),
Krishnagiri (M), Kurnool (Dist). ...Petitioner

-VS-

(R1) Jolapuram Mallikarjuna
age about 47 years
S/o Pedda Ramudu,
R/o 6/36, Boya Bonthiralla (Village),
H/o Alamkonda (Village),
Krishnagiri (Mandal), Kurnool (Dist)
(R2) Jolapuram Krishnamurthy
S/o Pedda Ramudu, age 47 years,
R/o 6/36, Boya Bonthiralla (Village),
H/o Alamkonda (Village),
Krishnagiri (Mandal), Kurnool (Dist)
(R3) Pinjari Sathyam S/o P.Moulali
H.No.7/4, Gudempadu (Village),
H/o Kambalapadu (Village),
Krishnagiri (Mandal), Kurnool (Dist).
(R4) P.Chinna Masum
S/o Kaluva Gadda Masum Saheb
age 63 yers, H.No.1/87,
Amakathadu (Village & Post),
Krishnagiri (Mandal), Kurnool (Dist)
(R5) D.Rajak S/o P.Sathayamaiah,
age 34 years, H.No.7-4, Gudempadu (Village),
H/o Kambalapadu (Village),
Krishnagiri (Mandal), Kurnool (Dist).
...Respondents

కర్నూలు జిల్లా గుడెంపాడు గ్రామ ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై నెంబరు ఐ.పి.నందు పిటిషనర్ పింజరి సుల్తాన్ @ దుదెకుల సుల్తాన్ గుడెంపాడు గ్రామం, క్రిష్ణగిరి మండలం, కర్నూలు జిల్లా అతని వ్యాపారం నందు నష్టం రావడం వలన తనను దివాలా దారునిగా తీర్మానం చేయమని కోరుతూ పై కోర్టులో ఐ.పి. పిటిషన్ వేసినాడు. ఇందుపైన ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల 29-11-2023వ తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు హాజరు కావలెను అని తెల్పడమైనది. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Court Order

వాయిదా తేది : 29/11/2023

G. SESHASAYANA RAO,
M.SREERAMULU,
Advocate for petitioner,
Dhone, Nandyal (Dist).
Cell : 9440336016

తాసిల్దార్ కి వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

ప్యాపిలిని కరువు మండలంగా ప్రకటించాలి : సిపిఐ

ప్రజాశక్తి - ప్యాపిలి

ఖరీఫ్ సీజన్‌లో కరువుతో ప్యాపిలి మండల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్యాపిలిని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకటేషు, పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నంద్యాల జిల్లా కరువు మండలాల విడుదల జాబితాలో ప్యాపిలి లేకపోవడంతో సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. అనంతరం తహసిల్దార్ చంద్రశేఖర వర్మకు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికైనా స్పందించి ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, కరువు సహాయక చర్య చేపట్టాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి శివకేసులు సిపిఐ నాయకులు ఆంజనేయులు, గోవిందు,నాగన్న, శ్రీను, కంబగిరి ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు బంగారప్ప, తదితరులు రైతులు పాల్గొన్నారు.

వైద్యురాలికి సన్మానం

ప్రజాశక్తి - కొత్తపల్లి

వైద్యశాస్త్రంలో ఉన్నత చదువుల (పీజీ. జనరల్ మెడిసిన్‌పై వెళ్తున్న ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిని వైద్యసిబ్బంది, మండలం లోని ఆయా వైద్యశాలల డాక్టర్లు బుధవారం ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ మారు మూల నల్లమల అటవీ ప్రాంతానికి అతిసమీపంలో ఎక్కువగా గిరిజన గూడెలలోని గిరిజనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు వైద్యసేలు అందించడం సంతృప్తినిస్తుందన్నారు. సిబ్బందికూడా అందరూ సమన్వయంతో ఏ రోగి వైద్యశాలకు వచ్చిన ప్రేమతో వైద్యసేవలు అందించాలని సూచించారు. ఎక్కువగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గిరిజనులు వస్తున్నారని వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. అనంతరం ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, వైద్యసిబ్బంది ఆమె సేవలను కొనియాడారు. అదేవిధంగా దుశ్శాలువలలతో ఘనంగా సన్మానించి, గిఫ్టులను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వినోద్ కుమార్, విజయేంద్రవర్మ, దీపానాగవేణి, జూబేద, వైద్యసిబ్బంది, 104,108 సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో వైద్యాధికారి సన్మానిస్తున్న వైద్య బృందం

గెలుపే లక్ష్యంగా పని చేయండి

- టిడిపి డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి కార్యకర్తలను కోరారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఓటర్ వెరిఫికేషన్ , భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై సమావేశం పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎలాగైనా మళ్లీ గెలవాలని రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల దొంగ ఓట్లను ఎక్కించిందని, టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించినట్లు చెప్పారు. ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్త తమ ఓటు ఓటర్ లిస్ట్‌లో ఉందో లేదో చెక్ చేసుకోవాలన్నారు. టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం బేతంచర్ల నగర పంచాయతీ 16వ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, డోన్ నియోజకవర్గ యువ నాయకులు మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, నియోజకవర్గ గౌరవ సలహాదారుడు కాకర్ల తిరుమలేష్ చౌదరి, జాకిర్ల బేగ్, మాజీ ఎంపిటిసి, క్లస్టర్ 10వ ఇంచార్జ్ బుగ్గనపల్లి రమేష్, కౌన్సిలర్స్ రామాంజనేయులు, రామ్మూర్తి, రాంగోపాల్, ఎమ్మెస్, బుక్కాపురం సర్పంచి నాగరాజు, మాదినేని నారాయణస్వామి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బుక్కాపురం లక్ష్మన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిమెంట్ నగర్ రాముడు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, లోకేష్ గౌడ్, జనసేన సమన్వయ కమిటీ మెంబర్ శ్రీ కంటి మధు, మండల ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ రెడ్డి, సీతారామపురం వెంకటరాముడు, మోహన్ గౌడ్, అంజాద్, జీవన్ చౌదరి, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

మూడు నెలలుగా అందని వేతనాలు

- మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఇంటింటి నుంచి తడి, పొడి వ్యర్థాలను సేకరిస్తూ పరిశుభ్రత, మెరుగైన పారిశుధ్యం కోసం కష్టపడుతున్న ఔట్‌సోర్సింగ్, పారిశుద్ధ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు అందడం లేదని మున్సిపాలిటీ కార్మిక సంఘం అధ్యక్షులు అల్లూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజశేఖర్, సాల్మన్, ప్రతాప్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు నెల నుంచి ఇప్పటివరకు మాకు జీతాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో పనిచేసే అధికారులకు జీతం ప్రతి నెల నెల సక్రమంగా వారికి ఇస్తున్నప్పుడు మాకు కూడా అలాగే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సకాలంలో జీతాలు అందజేయాలని వారు అధికారులను కోరారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న కార్మికులు

అంకిత భావంతోనే దేశాభివృద్ధి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేసినప్పుడే దేశాభివద్ధి సాధ్యమవుతుందని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సునీల్ కుమార్ అన్నారు. విజిలెన్స్ వారోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు 'సమాజంలో విజిలెన్స్ ఎన్‌పోర్స్‌మెంట్ పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు వినియోగదారులకు ఉచిత సేవను అందించడం వారి బాధ్యతగా పేర్కొన్నారు. వారి విధులను అంకితభావంతో నిర్వర్తించినప్పుడే అవినీతికి తావులేని దేశంగా భారత్‌ను నిర్మించవచ్చని పేర్కొన్నారు. విజిలెన్స్ డిఇ చంద్రశేఖర్ రెడ్డి, ఎఒ రూపాస్, కళాశాల యాజమాన్యం శౌరిల్ రెడ్డి, బోధనా సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సంబరాలు జరుపుకోవడం విడ్డూరం

జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

అవినీతి కేసులో అరెస్ట్ అయిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అనారోగ్యం పేరుతో మధ్యంతరం బెయలు తీసుకుని బయటికి వస్తే సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల బాపిరెడ్డి విమర్శించారు. బుధవారం జడ్‌పి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్టయి రాజమండ్రి జైల్లో ఉన్నారన్నారు. టిడిపి నాయకులు ఆయన బెయిల్ పై బయటికి వస్తే పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటూ స్వాగతం పలకడం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు నాయుడు తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అవినీతి కేసులో ఇరుక్కుపోయిన చంద్రబాబు నాయుడు బయటకు వచ్చే ప్రసక్తి లేదన్నారు. అంతకుముందు జిల్లా పరిషత్‌లోని మినీ సమావేశ భవనంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ పితామహుడు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు.

జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జొన్నలు-ఎన్‌టిజె 5, సి43(మహేంద్ర), ఎం35-1, రాయచూర్ జొన్న, ఎన్‌టిజె 4, ఎన్‌టిజె 2, ఎన్13, ఎన్14, ఎం15, సిఎస్‌వి 31, 41, శ్రీశైల తదితర రకాలను ప్రభుత్వ కనీస మద్దత్తు ధరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులందరు జొన్నలను పౌర సరఫరాల సంస్థ ద్వారా ప్రభుత్వ కనీస మద్దత్తు ధరకు విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు రైతు భరోసా కేంద్రాలల్లో ఈ-క్రాప్, ఈ-కెవైసితో పాటు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని, అప్పుడే కొనుగోలుకు అర్హులన్నారు. కనీస మద్దతు ధర క్వింటా రూ. 3,180కు రైతు కల్లాల వద్దనే నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. హమాలీలను రైతులే ఏర్పాటు చేసుకుంటే ఖర్చులు క్వింటాకు రూ. 22 అదనంగా ఇస్తారని, గోనే సంచులను కల్లాల నుండి జొన్నలను రవాణా చేయుటకు అయ్యే రవాణా ఖర్చులను రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ భరిస్తుందని, కొనుగోలు చేసిన వెంటేనే మొత్తాన్ని రైతుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని స్థానిక బైరెడ్డి నగర్‌లో ఉన్న జిల్లా పరిషత్ బాలుర (కోట) ఉన్నత పాఠశాలను నందికొట్కూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శోభా రాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 3,6, 9 తరగతులకు గణితం, ఆంగ్లము సబ్జెక్టుల యందు స్టేట్ ఎడ్యుకేషన్ అసెస్మెంట్ సర్వే (యస్.ఈ. ఏ.యస్) టెస్టులు ఈనెల 3 వ తేదీ జరగబోతున్న నేపథ్యంలో టెస్టులకు కేంద్రంగా ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల(కోట)ను మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సందర్శించి ప్రాక్టీసు టెస్టులు జరుగుతున్న విధానాన్ని, మాదిరి పరీక్షల(మాక్ టెస్ట్)జవాబు పత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సలీమ్ భాషా 3 వ తేదీ జరగబోయే టెస్టులను ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని సూచనలు చేశారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఎఒ నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'పల్లె వెలుగు' ప్రయాణికులకు బహుమతులు

ప్రజాశక్తి-డోన్

అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించిన ముగ్గురు ప్రయాణికులకు బహుమతులను అందించినట్లు డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ తెలిపారు. బుధవారం డోన్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికుల సమక్షంలో కర్నూలుకి చెందిన టీ.దినేష్‌కు మొదటి బహుమతిని, వెల్దుర్తికి చెందిన బివి మల్లికార్జునకు రెండవ బహుమతిని, కర్నూలుకు చెందిన టి.పుల్లయ్యకు మూడో బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ మాట్లాడుతూ పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణిం చిన ప్రయాణికులు తమ టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఉండే గిఫ్ట్ బాక్స్ నందు వెయ్యాలని సూచించారు. అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా తీస్తామని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పొట్టి శ్రీరాములుకు ఎస్‌పి ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి జి.కృష్ణకాంత్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎస్‌పి మాట్లాడుతూ ...అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగ ఫలం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవిగా పేరొందిన మహాపురుషుడుగా నిలిచారన్నారు. ఎఆర్ అడిషనల్ ఎస్‌పి జి. నాగబాబు, ఎఆర్ డిఎస్‌పి ఇలియాజ్ బాషా, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ఆర్ఐలు వివిఎస్ రమణ, పోతలరాజు , శివారెడ్డి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిని గెలిపిస్తే మహిళలకు పెద్దపీట : గౌరుచరిత

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

టిడిపి అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్దపీట వేస్తామని పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌడ చరిత రెడ్డి అన్నారు. బుధవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం తడకనపల్లే గ్రామం లో టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను ఇస్తు మినీ మేని ఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి రావాలని, చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే మన భవిష్యత్తు అని గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తడకనపల్లే గ్రామంలో గౌరుచరితకు ఘన స్వాగతం పలికారు. మండల అధ్యక్షుడు డి.రామాంజనేయులు, తడకనపల్లే సర్పంచి సహారా బీ, షఫి,చిన్న ఇదుర్ బాషా, గుర్రప్ప,కాంట్రాక్టర్ సుల్తాన్, ఈశ్వరయ్య, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, మాజీ ఎంపిపి వాకటి మాధవి, మాదేష్, జనసేన పార్టీ గ్రామ నాయకుడు సలాం, వామ సముద్రం కోటి, రాజు, మండల నాయకులు ఉలిందకొండ ఇవి రమణ, పెద్దపాడు చిన్న బీచుపల్లి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న గౌరుచరిత

లంకాయపల్లెలో సిసి రోడ్డు పనులు

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోనే లంకాయపల్లె గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో ఎమ్మెల్యే శ్రీదేవి గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా స్థానిక ప్రజలు సిమెంట్ రోడ్లు వేయాలని ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామపంచాయతీలో సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు రూ. 5 లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో రోడ్లు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ పనులను బుధవారం సచివాలయ కన్వీనర్ హనుమంతు రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడెక్కడ సిసి రోడ్లు అవసరమో అన్నిచోట్ల సిమెంట్ రోడ్లు వేయించేందుకు ఎమ్మెల్యే శ్రీదేవి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వైసిపి నాయకులు చెన్నంపల్లి సుంకన్న, కాంట్రాక్టర్ నజీర్ పాల్గొన్నారు.

మండలంలో నిరుపేదలకు భూములివ్వాలి

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలో కడు నిరుపేదలు వలసలు వెళ్తున్నారని వారికీ భూములిచ్చి రైతులను చేయాలనీ వెంకట్రాముడు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కార్యకర్తల సమక్షంలో భూమిలేని నిరుపేదలతో సమీక్షించారు. ఇక్కడే ఎందరో రైతులు అక్కడక్కడా ప్రభుత్వ బంజరు భూములను సాగుచేసుకొంటున్నారని, పట్టాలిచ్చి ఆదుకోవాలని అన్నారు. నిరుపేదలెందరో ఉన్నారని జాబితా తయారు చేసి భూమిలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వికలాంగుడికి సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-కోడుమూరు

కోడుమూరు పట్టణంలోని పెద్ద బోయవీధికి చెందిన వికలాంగుడు బచ్చగిడ్డయ్య రాష్ట్ర ప్రభుత్వం సిఎం సహాయనిధి నుంచి రూ.50వేల ఆర్థిక సహాయం అందించింది. గత కొన్ని రోజుల క్రితం గిడ్డయ్య కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డితో కలిసి తలితండ్రులు అనారోగ్యంతో బాధపడుతున్నారని, జీవనోపాధి భారమైందని, తన వాహనం కూడా సరిగా పనిచేయడం లేదని తన కష్టాలను సిఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కోరాడు.దీంతో తక్షణమే స్పందించిన కోట్ల హర్ష.. దివ్యాంగుడైన గిడ్డయ్యను ఆర్థికంగా ఆదుకోవాలని సిఎం సహాయనిధికి సిఫారసు చేశారు. ఈ మేరకు సిఎం రిలీఫ్ ఫండ్ సహాయం చెక్కును బుధవారం స్థానిక కోట్ల హర్ష కార్యాలయం వద్ద జడ్‌పిటిసి రఘునాథరెడ్డి, సొసైటీ కన్వీనర్ బి.కృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బి.రమేష్ నాయుడుల చేతులమీదుగా ఆర్థిక సహాయం చెక్కును గిడ్డయ్యకు అందించారు.

అందరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: వైసిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్రంలో అందరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు మేయర్ బివై రామయ్య అన్నారు. బుధవారం కర్నూలు 13వ వార్డు 31వ సచివాలయం పరిధిలో రాక్ వుడ్ స్కూల్ ప్రాంగణం, 24వ వార్డ్ 62వ సచివాలయం పరిధిలో విద్యావికాస్ స్కూల్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు, కర్నూలు క్లస్టర్-2 ప్రెసిడెంట్ కేదార్ నాథ్, వార్డు నాయకులు డిష్ రాజు, ఆసిఫ్‌తో కలిసి ఆయన పర్యవేక్షించారు. గత నెలలో సచివాలయం ఎఎన్ఎం, వాలంటీర్లు, జిఎన్ఎమ్‌లు కలిసి ఇంటింటికి తిరిగి ఏడు రకాల పరీక్షలు ఉచితంగా చేసి వారికి టోకెన్లు జారీ చేశారు. ఈ క్రమంలో టోకెన్లతో స్థానిక ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొని మెరుగైన పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి ప్రత్యేక వైద్య నిపుణులు వారికి తగిన ఖరీదైన మందులు ఉచితంగా ఇచ్చారు. బివై రామయ్య మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో కంటి పరీక్షలు చేసి వారికి సరైన కంటి అద్దాలు ఉచితంగా ఇస్తున్నారన్నారు. ముగ్గురికి ప్రభుత్వ సర్వజన వైద్య శాల కు రెఫర్ చేశారని మెడికల్ ఆఫీసర్ తెలియ జేశారు. 13వ కార్పొరేటర్ విజయలక్ష్మి, వార్డ్ ఇంచార్జ్ లక్ష్మన్న, ఏలియా, అరుణ్, మైకేల్, శ్రీనివాసులు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మైనారిటీ, కన్వీనర్ ఆసిఫ్ సయ్యద్, డిష్ రాజు, స్టేట్ డైరెక్టర్ ఈడిగ కార్పొరేషన్ కల్పన, కన్వీనర్లు అర్చన, సుచరిత, అబ్బాస్ అలీ, మెడికల్ ఆఫీసర్, ఎఎన్ఎంలు, జిఎన్ఎమ్ లు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి ఆశా వర్కర్స్, డాక్టర్ గోపి, ఆదిశేషు, వసంత్ పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించండి జూలకల్‌లో ఇంటింటి కరపత్రాలు

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం జూలకల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు "బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' ఇంటింటి కార్యక్రమాన్ని బుధవారం చెప్పట్టారు. ముందుగా గ్రామానికి చేరుకున్న విష్ణు సేన అనుచరులు గ్రామంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులార్పించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది చదుకున్న విద్యార్థులు ఉన్న వారందరికీ ఏడాదికి రూ.15000, అన్నదాతకు పథకం కింద రూ.20000, అమలు చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలుపించాలని కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి అందచేసి ప్రచారం చేశారు.గూడూరు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ కె.రామాంజనేయులు, నాగలాపురం సర్పంచ్ సురేష్, కౌన్సిలర్లు మల్లాపు బుడ్డంగలి, కోడుమూరు షాషావలి, సత్యారెడ్డి, బోజుగు పౌలు, బోజుగు సృజన్, కె.విజయ్, చిరంజీవి, హనుమంతు, విష్ణు సేన అభిమానులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన టీచర్‌కు సన్మానం

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలం జులకల్లు ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటిగా పనిచేసిన బి. హెప్సీబ పదోన్నతి పొందిన సందర్భంగా మెమెంటో తో శాలువాతో , పూలమాలతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు పి. అయ్యన్న అధ్యక్షత వహించగా, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు యస్. మారెప్ప హెప్సీబ సేవలను కొనియాడారు. జూలకల్ లో2021 నుండి 10.06.2023 వరకు పనిచేశారన్నారు. . ఆ తరువాత పదోన్నతి పై వేముగోడు, తరువాత తెర్నెకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు వెళ్ళారని వివరించారు. హెప్సీబ మాట్లాడుతూ ఈసన్మానం మరచిపోలేని అనుభూతి అన్నారు. జిల్లా నోడల్ అధికారి , ప్రధానోపాధ్యాయులు శ్రీ ధన్ రాజు, హుసేనయ్య , దేవిక , వంట నిర్వాహకులు జీవమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి

టిడిపి కర్నూలు ఇన్‌ఛార్జి టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలును అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలకు కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి టిజి భరత్ చెప్పారు. నగరంలోని 14వ వార్డు పరిధిలోని బుధవారపేటలో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను టిజి.భరత్ ప్రజలకు చదివి వినిపించారు. ప్రజలకు మంచి సంక్షేమం అందించేందుకు చంద్రబాబు పథకాలను రూపొందించారని చెప్పారు. చంద్రబాబు సంతకం పెట్టి ష్యూరిటీ ఇచ్చిన బాండ్ పేపర్లను ప్రజలకు అందిస్తున్నట్లు వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. తనకు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. తాను ఎమ్మెల్యే అయ్యాక బుధవార పేటలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ జకీయా అక్సరి, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, వార్డు ఇంఛార్జీ అబ్బాస్, నాగరాజు, లడ్డు, వాజిద్, యాసిన్‌పీరా, షబ్బీర్ పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న టిజి.భరత్

మానసిక ఒత్తిడికి గురికావద్దు

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

పరీక్షలు అన్నవి మన సామర్థ్యాలను మెరుగుపరుచుకునే ఆయుధాలని, పరీక్షలను ఆహ్లాదంగా రాయాలని విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని సైకాలజిస్టు డాక్టర్ స్వర్ణలత అన్నారు. నగరంలోని టిజివి కళాక్షేత్రంలో పరీక్షలపై సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షల భయాన్ని తొలగించాలన్న ఉద్దేశ్యంతో బుధవారం ఉదయం పదో తరగతి పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా పరీక్షల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కావద్దన్నారు. తాము నేర్చుకున్న దానిని ధైర్యంగా రాయాలని కోరారు. మొట్టమొదటి పరీక్షలు పదవ తరగతిలోని ఎదుర్కోవటం అన్న అంశం కొంత ఇబ్బందిగా ఉంటుందని అందుకని వారికి మానసిక ధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాయల మహిళా సమాఖ్య కర్నూలు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 10వ తరగతి బాల బాలికలు పాల్గొన్నారు. రాయల మహిళా సమాఖ్య కార్యకర్తలు ఎ. సుజాత, సిహెచ్ బ్రాహ్మణి, ఎం.భారతి, సి. ఆదిలక్ష్మి, ఎ.సుధావర్షిణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 2 నవంబర్ 2023

జెఎన్‌టియు పుట్‌బాల్ జట్టుకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - పాణ్యం

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పుట్‌బాల్ జెఎన్‌టియు జట్టుకు ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఎండి శివరాం తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 31న కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఎంపిక పోటీలలో విద్యార్థులు వి.రాంజీ, శ్రీనాథ్ రెడ్డి, రాజశేఖర్ ఎంపికైనట్లు చెప్పారు. డిసెంబర్లో కేరళలోని కేళికట్టు యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ యూనివర్సిటీ పుట్బాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన పిడి వెంకటేష్, వెంకటేశ్వర నాయక్, చంద్రారెడ్డిలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ సుధీర్, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, హెచ్ఒడి వీరేష్ పాల్గొన్నారు.

5 మండలాల్లోనే కరువంటా..!

- తీవ్ర వర్షాభావం వాన్నా పట్టించుకోని ప్రభుత్వం
- రైతులకు ప్రయోజనాలు అందకుండా పోయే అవకాశం
- నంద్యాల జిల్లా పశ్చిమప్రాంతం నుంచి వలసలు

బనగానపల్లె మండలంలో వర్షాలు లేక ఎండిపోయిన ఎండిపోయిన కంది పంట

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నంద్యాల జిల్లాలో ఐదు మండలాల్లోనే కరువు వాన్నట్లు అధికారులు కరువు మండలాలను ప్రకటించారు. 11 మండలాల్లో తీవ్ర వర్షాభావం వాన్నా పట్టించుకోలేదు. దీంతో రైతులకు అందాల్సిన ప్రయోజనాలు అందకుండా పోయే పరిస్థితి నెలకొంది...

ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. ఆ మేరకు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో 5 మండలాలను కరువు మండలాలుగా, మరో మండలాన్ని మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. జిల్లాలో 11 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా పట్టించుకోలేదు. బనగానపల్లె, మిడుతూరు, పగిడ్యాల, గడివేముల, బేతంచర్ల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. పాణ్యం మండలాన్ని మధ్యస్థ కరువు మండలంగా ప్రకటించారు. మిగిలిన మండలాల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ వాటిని విస్మరించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు కాగా అక్టోబర్ నెలలో చినుకు జాడ లేదు. వంద శాతం లోటు వర్షపాతం నమోదైంది. భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయాయి. పంటలు పూర్తిగా ఎండిపోయాయి. దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జిల్లా వ్యాప్తంగా సాధారణ వర్షపాతం కన్నా 73 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జిల్లా సగటున 152.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా కేవలం 40.08 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. జిల్లాలోని 29 మండలాల్లో 26 మండలాల్లో 50 శాతం కన్నా లోటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పాములపాడు మండలంలో 93 శాతం లోటు వర్షపాతం ఏర్పడింది. 161.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా కేవలం 12 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. వర్షాభావం ప్రభావం నంద్యాల జిల్లాలో ప్రధాన పంటగా ఉండే వరి సాధారణ సాగు 1,76,315 ఎకరాలు కాగా కేవలం 45,062.5 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. మొక్కజొన్న సాధారణ సాగు 1,04,745 ఎకరాలు కాగా 86,125 ఎకరాల్లో విత్తనాలు విత్తారు. కంది సాధారణ సాగు 93,877.5 ఎకరాలు కాగా 73,680 ఎకరాల్లో సాగు చేశారు. వేరుశనగ సాధారణ సాగు 39,510 ఎకరాలు కాగా 21,050 ఎకరాల్లో సాగయ్యాయి. పత్తి సాధారణ సాగు విస్తీర్ణం 63,965 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 23,287.5 ఎకరాల్లో సాగైంది. ఉల్లి సాధారణ సాగు 10,182.5 ఎకరాలు కాగా 4,997.5 ఎకరాల్లో సాగు చేశారు. మిరప సాధారణ సాగు విస్తీర్ణం 25,010 ఎకరాలు కాగా 13,050 ఎకరాల్లో సాగైంది. గతేడాది మిర్చి పంట తెగుళ్లతో భారీగా నష్టాలు మూటగట్టుకోవడంతో రైతులు ఈ ఏడాది మిరప సాగు చేసేందుకు ఆసక్తి చూప లేదు. విత్తనాలు వేసిన సమయంలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ మునుముందు వర్షాలు కురుస్తాయని రైతులు ఆశపడి విత్తనాలు వేశారు. విత్తనాలు మొలచిన కొన్ని రోజుల వరకు రైతులకు వర్షాలు లేకపోవడంతో రైతులు వర్షం కోసం ఎదురు చూశారు. ఆలస్యంగా వర్షాలు కురిసినప్పటికీ ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కొన్ని గ్రామాల్లో మొలకెత్తిన మొక్కజొన్న పత్తి మునగ పంటలు నీటిలో మునిగి పూర్తిగా చనిపోయింది. ఆ పరిస్థితుల్లో కొందరు రైతులు పంటలను పూర్తిగా చెడగొట్టారు. మొక్కజొన్న వేసిన రైతులకు ఒక ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేల దాకా ఖర్చు వస్తుంది. పత్తి పంటకు ఎకరాకు సుమారు రూ.15 వేల నుంచి రూ.20వేల దాకా ఖర్చవుతుంది. అదే కౌలు రైతులకు అదనంగా ఈ ఖర్చుతోపాటు రూ.10 వేల నుంచి రూ.15 వేల దాకా కూడా గుత్త చెల్లించవలసి ఉంటుంది. ఇంత ఖర్చు చేసిన రైతన్నలపై ప్రకృతి కన్నెర్ర చేసి వర్షాకాలం అయిపోతున్నా రైతులకు సరైన వర్షాలు పడకపోవడంతో ఎండాకాలం లాగా ఎండలు మండుతుండడంతో అరకొరగా ఉన్న పంటలు కూడా ఎండిపోయాయి. రైతులు చేసిన అప్పులు కూడా తీర్చలేక ఆత్మహత్యల శరణ్యం అనుకున్న రైతులకు కరువు మండలంగా ప్రకటించి నష్టపరిహారం అందిచాల్సిన ప్రభుత్వం ఆ మేరకు చర్యలు చేపట్టకుండా పరిమిత సంఖ్యలో కరువు మండలాలను ప్రకటించింది. దీంతో రైతులకు అందాల్సిన ప్రయోజనాలు అందకుండా పోయే పరిస్థితి నెలకొంది.

రైతులు, కూలీలు వలస బాట

- ప్యాపిలి మండలం నుంచి గుంటూరుకు..
- వర్షాలు లేక పూర్తిగా ఎండిపోయిన పంటలు
- ఉపాధి పనుల కల్పనలో పాలకులు విఫలం

ప్యాపిలి మండలం నుంచి గుంటూరుకు వలస వెళ్తున్న వ్యవసాయ కూలీలు

ప్రజాశక్తి - ప్యాపిలి

వాన జాడ లేక కళ్ళముందే పంటలు ఎండి పోయాయి. రైతులు అప్పు చేసి పెట్టిన పెట్టుబడి మట్టి పాలయింది. ప్యాపిలి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి. రైతుల రెక్కల కష్టం వృధాగా మారింది. అప్పులు మిగిలాయి. ఉన్న ఊళ్ళల్లో పనులు లేవు. తినడానికి తిండి కరువై రైతులు, వ్యవసాయ కూలీలు వలస బాట పడుతున్నారు. వృద్ధులను, పసి పిల్లలను ఇంటి వద్ద వదిలి వలస బాట పయమవుతున్నారు.

ప్యాపిలి మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రతి రోజు సుమారు 500 మంది చిన్న, సన్న రైతులు, వ్యవసాయ కూలీలు గుంటూరు, బెంగళూరు తదితర పట్టణాలకు వలస వెళ్తున్నారు. కలచట్ల, రంగాపురం, శబాష్‌పురం చుట్టుపక్కల గ్రామాల నుండి దాదాపు 200 మంది వలస వెళ్లారు. ప్యాపిలి పట్టణం నుండి కూడా వలస వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. వలసల నివారణకు అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రకటనలకే పరిమితమవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సాయం కనుచూపు మేరలో కూడా కనిపించక పోవడంతో గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు, చిన్న సన్న కారు రైతులు ఇప్పటికే దాదాపు వెయ్యి మంది వసల వెళ్లారు. ఈ నెల 19న హంద్రీనీవా ద్వారా చెరువులకు నీటి మళ్లింపు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా డోన్ బహిరంగ సభలో ప్యాపిలి, డోన్ మండలాల్లోని చెరువులను హంద్రీనీవా నీటితో నింపి సస్యాశ్యామలం చేస్తామని ఎంతో ఆర్భాటంగా ప్రకటించారు. వాస్తవంగా డోన్ మండలంలోని జగదుర్తి, యాపదిన్నె చెరువులను మాత్రమే హంద్రీనీవా నీటితో నింపారు. ప్యాపిలి మండలంలో ఒక్క చెరువును కుడా నింపలేదు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ రెడ్డి వారానికొకసారి ప్యాపిలి మండలంలో పర్యటిస్తున్నా ఎండిన పంటలను పరిశీలించడం లేదు. చిన్న, సన్న కారు రైతులు, కూలీలు వలసలు వెళ్తున్నా వారికి ఉపాధి చూపకపోవడం శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ప్యాపిలి మండలం లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించి వలసలను ఆపాలని కూలీలు, చిన్న సన్నకారు రైతులు కోరుతున్నారు.

ప్యాపిలిని కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలి

ప్యాపిలిని కరువు మండలంగా ప్రకటించాలి. కరువు నివారణ చర్యలు చేపట్టాలి. ఖరీఫ్‌లో రైతులు ఎకరాకు 30 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి వేరుశశగ, కందులు, ఆముదాలు, పత్తి, టమోటా తదితర పంటలు సాగు చేశారు. సరైన సమయంలో వర్షాలు పడక పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రకృతి వైపరీత్యాలకు పంటలు పండక నష్ట పోయిన రైతులను తక్షణమే ఆదుకుని, చిన్న, సన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలను వలసలు పోకుండా నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

- కోయలకొండ నాగరాజు, సిపిఎం జిల్లా నాయకులు.

పాలకుల నిర్లక్ష్యమే డోన్ నియోజకవర్గానికి శాపం

అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే ఖనిజ సంపద డోన్ నియోజకవర్గంలో పుష్కలంగా ఉన్నా పాలకుల నిర్లక్ష్యమే నియోజకవర్గానికి శాపంగా మారింది. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు లేక బతుకు తెరువు కోసం గ్రామీణ ప్రాంతాల నుండి కూలీలు హైదరాబాద్, బెంగళూరు, గుంటూరు ప్రాంతాలకు వలసలు పోతున్నారు. గతంలో ముఖ్యమంత్రిలు, క్యాబినెట్ మంత్రులు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించినా పరిశ్రమల ఏర్పాటుపై, ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించలేదు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక మంత్రిగా డోన్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అయినా పరిశ్రమల స్థాపనకు కృషి చేసి ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు నివారించాలి.

- టి.శివరాం, సిఐటియు జిల్లా కార్యదర్శి.

8న విద్యా సంస్థల బంద్

- వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు

ప్రజాశక్తి - నంద్యాల

కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని ఈ నెల 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి, యుజవన సంఘాల నాయకులు కోరారు. బుధవారం నంద్యాల పట్టణంలో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశాబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నా ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం చేశాయ్య యన్నారు. రాష్ట్రానికే తలమాణికంగా వున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, బాలాజీ, రాంబాబు, వినయ్, సాయి, హరి, రవి తేజ, కిరణ్, మహమ్మద్ దితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

- పొట్టి శ్రీరాములను ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్
- వేగంగా అభివృద్ధి పనులు పూర్తి : ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ సర్కిల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, డిఆర్వో పుల్లయ్య తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములని స్మరించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో జరిగిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్, ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ కలాం, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు తదితరులు నివాళ్లలర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ భారతదేశంలో భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, జెసిలు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం సెంటినరీ హాల్ ఆవరణలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో నవరత్నాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన అతిధులు తిలకించారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

పట్టణంలోని సంజీవనగర్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, 2వ పట్టణ అధ్యక్షుడు పున్న శేషయ్య, వైసిపి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, **మిగతా 6వ పేజీలో...**

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్, జెసి, మున్సిపల్ చైర్మన్, డిఆర్ఓ తదితరులు

సమస్యలు చెబితే పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సంజామల : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వసంతాపురం, బొందలదిన్నె, ఓత్రమానుదిన్నె గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు సంక్షేమ పథకాలన్నీ అందరికీ అందాయని అన్నారు. సమస్యలు ఇంకా ఉంటే తన దృష్టికి తేవాలని, వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వసంతాపురం సత్యమయ్య, బొందలదిన్నె శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, ముక్కమల్ల శిలా రెడ్డి, సంజామల గుండం ప్రకాశ్ రెడ్డి, ముదిగేడు శేఖర్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన బోయ దుర్గయ్య, బోయ వెంకట శివుడు, తెలుగు అశోక్‌లు పేకాట ఆడుతుండగా అరెస్టు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో వెళ్లి దాడి చేసి వారిని పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుండి రూ. 3240 నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'ప్రజ్ఞ'లో ఎన్‌సిసి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో బుధవారం 2023-2024 అకాడమీకి సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులను ఎన్‌సిసి అధికారులు ఎంపిక చేశారు. ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ హేమలత రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు ప్రిన్సిపల్ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సుబేదార్ నిరంజన్ షేర్ దాస్, హావల్దార్ లక్ష్మయ్య తదితరులు 54 మంది విద్యార్థులను పరీక్షించి 18 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎన్సిసి మాస్టర్ లెఫ్టినెంట్ శివన్న పాల్గొన్నారు.

ఎన్‌సిసికి ఎంపికైన విద్యార్థులు

ముగ్గురు సైబర్ నేరగాళ్లు అరెస్టు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముగ్గురిని ఆళ్లగడ్డ పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకొని వారి ఆట కట్టించారు.. ఇందుకు సంబంధించి రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం డిఎస్పి వెంకట్రామయ్య తెలిపిన వివరాల మేరకు... చాగలమర్రికి చెందిన హాజీరాంబికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ఆరోగ్యశ్రీ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకుని, ఇంట్లో ఎవరైనా చనిపోయారా..? చనిపోయింటే మీకు రూ. 35 వేలు ఆరోగ్యశ్రీ ద్వారా వస్తాయని, ఫోన్ పే నెంబర్ చెప్పుండని అడిగాడు. ఆమెకు ఫోన్ పే లేకపోవడంతో తమ్ముడు వరస అయ్యే ఫక్రుద్దీన్‌కి చెప్పగా అతను ఆ వ్యక్తితో మాట్లాడగా, నీ ఫోన్లో జీరో బ్యాలెన్స్ ఉంటేనే డబ్బు వస్తాయని, అకౌంట్లో ఉన్నవి నేను పంపే యూపీఐ ఐడికి పంపిస్తే నీకు మొత్తం డబ్బులు ఆరోగ్యశ్రీ డబ్బుతో పాటు తిరిగి పంపిస్తామని చెప్పాడు. దాంతో ఫక్రుద్దీన్ అతని మాటలు నమ్మి అతను పంపిన యూపీఐ ఐడిని క్లిక్ చేసి ఫోన్ పే ద్వారా రెండు దఫాలుగా మొత్తం రూ. 18,998 పంపాడు. ఎంతసేపటికి ఫోన్ పేలో డబ్బు రాకపోవడంతో బాధితుడు ఆ గుర్తు తెలియని వ్యక్తికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దాంతో మోసపోయానని తెలుసుకున్న ఫక్రుద్దీన్ ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి సూచనల మేరకు, నంద్యాల అడిషనల్ ఎస్పీ వెంకట్ రాముడు, ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్, రూరల్ ఎస్సై నరసింహులు సైబర్ కేసును ఛాలెంజ్ గా తీసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. సాంకేతిక నైపుణ్యం ఆధారంగా ముద్దాయిలను గుర్తించారు. బుధవారం చాగలమర్రి గ్రామంలోని ప్రొద్దుటూరు రోడ్డు వద్ద నిందితులు వీరనాల బాలాజీ, ఆవుల శ్రీరామ్, గిడ్డంగి మాబు హుస్సేన్‌లను అరెస్టు చేసి రూ. 2 లక్షల 71 వేలు నగదు, 4 గ్రాముల రెండు బంగారు నాణేలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఫిర్యాది ఫక్రుద్దీన్ సైబర్ సెల్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయగా అకౌంట్లు ఎటువంటి లావాదేవీలు జరగకుండా ఫ్రీజ్ చేసిన రూ. 18,998లు కలిపి మొత్తం రూ. 3 లక్షల 16 వేల 675, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. ఎవరైనా సరే లింకు పంపిస్తే క్లిక్ చేయకుండా, ఎవరికి ఓటిపిలు చెప్పకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సైబర్ నేరగాళ్ల ద్వారా 17 మంది మోసపోయినట్లు గుర్తించామన్నారు. సమావేశంలో రూరల్ సీఐ హనుమంత నాయక్, రూరల్ ఎస్సై నర్సింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

రైతులను మోసగించిన వైసిపి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల : నంద్యాల జిల్లాలో 29 మండలాలు ఉండగా కేవలం 6 మండలాలను కరువుగా ప్రకటించడం వైసిపి ప్రభుత్వం జిల్లా రైతులను మోసగించడమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు విమర్శించారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పడమటి ప్రాంతాలలో సరైన వర్షాలు పడక ఎండిన పంటలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కొంతమంది రైతులు పొట్ట చేత పట్టుకొని పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా నంద్యాలను కరువు జిల్లాగా ప్రకటించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల : యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని, జీవితాలు మారుతాయని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సూచించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎస్‌పిజి హైస్కూల్ ఆవరణంలో 67వ ఎపి స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 ఫెన్సింగ్ ఛాంపియన్షిప్, లీగ్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 400 మంది ఫెన్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని రాణించాలన్నారు. ఈ పోటీలు పారదర్శకంగా జరిగేలా చూడాలని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఇఒ సుధాకర్ రెడ్డి, ఎస్‌పిజి హైస్కూల్ హెచ్ఎం జీవలత, కెఎన్ఎం హైస్కూల్ హెచ్ఎం అసదుల్లా హుస్సేన్, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎస్జీఎఫ్ శివకుమార్, లక్ష్మయ్య, కౌన్సిలర్ మేసా చంద్రశేఖర్, వైసిపి నాయకులు సాయిరాం రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

14 నుండి కార్తీక మాసం ఉత్సవాలు : ఇఒ

ప్రజాశక్తి - మహానంది : మహానంది క్షేత్రంలో ఈ నెల 14 నుండి డిసెంబర్ 12 వరకు వైభవంగా కార్తీక మాసోత్సవాలు జరగనున్నట్లు ఆలయ ఈఓ కాపు చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. బుదవారం మహానందిలో ఆయా సెక్షన్ అధికారులతో ఇఒ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ కార్తీక మాసంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని అయా సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ ఈ సంవత్సరం కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు వచ్చాయని, చివరి సోమవారం లక్ష బిల్వార్చన, 27వ తేదీ పౌర్ణమి రోజు జ్వాలా తోరణం, కోటి దీపోత్సవం కార్యక్రమాలు జరగనున్నట్లు చెప్పారు. పాలక మండలి చైర్మన్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలక మండల సభ్యులు, ఆలయ వేద పండితులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన చంద్రబాబు : టిడిపి

ప్రజాశక్తి - పాణ్యం : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలు నుండి బయటకు వచ్చి తరువాత వేలాదిమంది ప్రజలు ఘన స్వాగతం పలకడంతో దేశ చరిత్రలో ఒక ప్రభంజనం సృష్టించారని ఆ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాజమండ్రి నుండి ఉండవల్లి వచ్చే మార్గంలో రాత్రి రోడ్లపై పడుకొని చంద్రబాబు కోసం ఎదురు చూడటం అంటే మచ్చలేని నాయకుడనేది అర్థమవుతుందన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు.. నందిపాడుకు చెందిన ఉప్పర శివప్రసాద్ కు కడప జిల్లా దేవగుడి గ్రామం పుష్ప(23)కు మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పుష్ప ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

నాయి బ్రాహ్మణ సంఘం మాజీ ప్రెసిడెంట్ మృతి

ప్రజాశక్తి - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని 3వ వార్డులో నాయి బ్రాహ్మణ సంఘం మాజీ ప్రెసిడెంట్ దామ గట్ల పుల్లయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయనకు నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు సంతానం. పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

పేద ప్రజల వద్దకే వైద్యం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - బనగానపల్లె : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేద ప్రజల వద్దకే వైద్య సేవలను అందిస్తున్నట్లు ఎంపీడీవో శివరామయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పలుకూరు గ్రామ సచివాలయం-3లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రావకృష్ణాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ప్రారంభించారు. పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి శ్రీ లక్ష్మి, టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడు ఆధ్వర్యంలో 902 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గురు ప్రసాద్, వైసీపీ నాయకులు నాగేంద్ర, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మీదేవి

బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

బాధితులకు ఎమ్మెల్యే ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఆత్మకూర్

మండలంలోని శ్రీపతిరావు పేట గ్రామం నందు మంగళవారం రాత్రి జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుల కుటు oబాలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘటన వివరాలను తెలిసుకొని అగ్ని ప్రమాద బాధితులైన ప్రభాకర్ రెడ్డికి రూ.20,000, సుబ్బమ్మకి రూ.5,000, లక్ష్మిదేవికి రూ.5,000లను ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ బాధితులకు ప్రభుత్వ పరంగా ఏదైనా సహాయ సహకారాలు అందిస్తా మని భరోసానిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో దాసు, రెవెన్యూ శాఖ అధికారులు, వైసిపి మండల ప్రెసిడెంట్ గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ సీనియర్ నేత మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల పట్టణ కేంద్రంలోని దుర్గాపేట కాలనీకి చెందిన ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు గొరుమానకొండ బాలమదిలేటి (77) బుధవారం నాడు తెల్లవారుజామున రెండు గంటలకు మరణించారు. మంగళవారం అర్ధరాత్రి చాతినొప్పితో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు స్థానిక వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స అందించడం జరిగిందని, కోలుకోలేక మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి తాలూకా రాజయ్య, పట్టణ కార్యదర్శి నత్తి జయరాజ్, జెల్ల శ్రీనివాస్, నడ్డి శ్రీనివాసులు, గొర్లగుట్ట రామసుబ్బయ్య తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీశైలంలో దుకాణాలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం పరిధిలో దుకాణాల భద్రతను దృష్టిలో పెట్టుకొని మిగిలిన వారికి దుకాణాలు ఇవ్వాలని స్థానిక దుకాణాదారులు దేవస్థానం అధికారులను కోరారు. బుధవారం నాడు దేవస్థానం అధికారులు షాపుల మధ్యలో ఉన్న మరుగుదొడ్లను తొలగించేందుకు ప్రయత్నం చేయగా వ్యాపారస్తులు అడ్డుకొని వ్యాపారస్తులకు యాత్రికులకు మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలని అవి తీసివేస్తే ఇబ్బందిపడుతారని అంటూ అడ్డుకొని ధర్నా చేశారు. ఉన్న మరుగుదొడ్లను తొలగించి మిగిలిన 29 మందికి అక్కడ షాపులు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఏఈఓ ఫనిధర్ ప్రసాద్ మాట్లాడుతూ మరుగుదొడ్లు తొలగించడం జరుగుతుందని, అక్కడ ఎవ్వరికీ షాపులు ఇవ్వడం లేదని అన్నారు. వ్యాపారస్తులు, నాయకులు కార్యాలయంకు రావాలని వాటిపై చర్చించి నిర్ణయం తీసుకుందామని ఏఈఓ సూచించారు.

ధర్నా చేస్తున్న దుకాణాదారులు

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

- 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ'లో మాండ్ర

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఆరాచక పాలనను సాగిస్తున్న వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని మున్సిపాలిటీ 7వ వార్డులో టిడిపి ఇంచార్జ్ ఎస్ఎండి జమీల్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, ముత్తు జావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, పల్లె రఘునాథ్ రెడ్డి, బి.జనార్ధన్, జమీల్, రసూల్ ఖాన్, గుండం రమణారెడ్డి, షకీల్ అహ్మద్, నిమ్మకాయల మోహన్, రాజు, కళాఖర్,ప్రభు కుమార్,సురేష్, ఫైజుల్లా, హుస్సేన్ ,బాబు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలను అందజేస్తున్న మాండ్ర శివానందరెడ్డి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాగేశ్వర రావు యాదవ్

ప్యాపిలి: బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం చంద్రపల్లే గ్రామంలో నిర్వహించారు. టీడీపీ అధికార ప్రతినిధి నాగేశ్వర రావుయాదవ్ పాల్గొని టిడిపి మిని మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ యాదవ్, రామ్మోహన్ యాదవ్, మల్లికార్జున, కోదండరామయ్య, అనుదీప్, మాధవ రాజు, రామకృష్ణ, ఆదినారాయణ, మాజీ సర్పంచ్ బోయ రామకృష్ణ, లయ నాగేంద్ర, అక్బర్, లక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో విఎస్ఎన్ ఫంక్షన్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆవరణములో నూతన వి.ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్ బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథు లతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గని గోవిందు ఆచారి, గని ఎల్లయ్య ఆచారి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అతి దగ్గరలో విఎస్ఎన్ ఫంక్షన్ హాల్ ప్రారంభించామన్నారు. శుభకార్యాలకు, వివాహ కార్యక్రమాలకు అందుబాటు ధరలలో ఫంక్షన్ హాల్‌ను అందిస్తామని తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

మోడల్ పరీక్షలను పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 3, 6, 9వ తరగతుల ఎస్ఈఏఎస్ మోడల్ పరీక్షలను ఎంపీడీవో గోపికృష్ణ, ఎంఈఓ బాలాజీ నాయక్, ఇఒఆర్డి శ్రీనివాసులు నాయుడు బుధవారం తనిఖీలు చేశారు. ఇస్కాల యూపీ పాఠశాలలో, పాములపాడు జడ్పీహెచ్ పాఠశా లలో వారు తనిఖీ చేసి పరిశీలించి, విద్యార్థులకు ఎస్ఈఏఎస్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా విద్యార్థులు అభివృద్ధి చెందాలని వారు అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోడల్ పరీక్షలను తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈనెల మూడో తేదీన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మున్సిపల్ చైర్ పర్సన్

పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

5వ పేజీ తరువాయి... 19వ వార్డు శ్రీరాములు, ఆంధ్ర మెడికల్ రమేష్ పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, శాశ్వత గౌరవాధ్యక్షులు పిఎస్ఎస్ నారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు జక్కా నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీరామ సుబ్రహ్మణ్యం, నాయకులు డి వెంకటసుబ్బయ్య, నల్లగట్ల వెంకటేశ్వర్లు, కాసుల జంగం శెట్టి, నల్లగట్ల శివయ్య, శివ రాజ్ పాల్గొన్నారు. **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు బాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాముఖ్యత పై ఉపాన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **అవుకు :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, తల్లం సుబ్బ నాగభూషణం, విశ్వనాథం సుబ్రహ్మణ్యం, మల్లెల సూర్యనారాయణ, పి సాయిప్రసాద్, జి సుదర్శనం, యువజన సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లె నాగేంద్ర కుమార్, బచ్చు నాగరాజు, తాళ్లపల్లి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలో స్వామి వివేకానంద విశ్వ మానవ సేవ సమితి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంత మార్కెట్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళుల్పించారు. సేవా సమితి అధ్యక్షులు శివప్రసాద్, ఉపాధ్యక్షులు వర్ధనా చారి, సభ్యులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.శివరామయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా.గంగన్న తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** మండలంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. వైసిపి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు సయ్యద్ మీ, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు పువ్వాడి భాస్కర్ నాయకులు పాల్గొన్నారు.

- పొట్టి శ్రీరాములు చిత్రపటానికి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రవి ప్రసాద్, బాలయ్య, టిడిపి నాయకులు జెట్టి వేణుగోపాల్, గోవిందరెడ్డి, అబ్దుల్లాపురం బాష తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల:** పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు పొట్టి శ్రీరాములు సేవల గురించి కొనియాడారు. **చాగలమర్రి :** స్థానిక పాత బస్టాండ్ కాలనీలోని అజీమ్ బ్రిలియంట్ హై స్కూల్ నందు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ఎంఎస్ అన్సర్ బాష ఆధ్వర్యంలో నిర్వహించారు.

డోన్: పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ అధ్యక్షతన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మావ తమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డిలు మాట్లాడారు. **నందికొట్కూరుటౌన్:** రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శాసనసభ్యులు తోగూర్ ఆర్థర్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ శుకూర్, మునిసిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, మండల నాయకులు ఉండవల్లి ధర్మారెడ్డి, మొల్ల జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు. **ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో** నందికొట్కూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికినివాళ్లు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి పాల్గొని మాట్లాడారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగ సత్యనారాయణ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు వి. ఆర్ శ్రీను, కౌన్సిలర్ వీరబొమ్మ రూపాదేవి, తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి

డోన్ : శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

టిడిపి ఆదరణను ఓర్వలేకనే అక్రమ కేసులు

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైసిపి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించారని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆత్మకూరు పార్టీ కార్యాల యం వద్ద చంద్రబాబు నాయుడుకు బెయిల్ వచ్చిన సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజక వర్గంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, గిరిరాజు జెట్టి, వేణుగోపాల్, కలిముల, అబ్దుల్లాపురం బాష తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ కేకును కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

భార్యను హత్య చేసిన భర్త సంఘటన కొలిమిగుండ్ల మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు... కొలిమిగుండ్ల మండలం గొర్విమానిపల్లె గ్రామంలో నాగరాజు తన భార్య ధనలక్ష్మి (25) మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కర్రతో కొట్టి చంపాడు. వీరికి పెళ్ళై 8 సంవత్సరాలు అవుతుంది. సంతానం లేరు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ప్రజలందరికీ వైద్య సేవలు : చైర్మన్

పౌష్టికాహార స్టాండ్ ను పరిశీలిస్తున్న చైర్మన్ డాక్టర్ ఆసియా

ప్రజాశక్తి - ఆత్మకూర్

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరికీ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా, కో ఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్ అన్నారు. బుధవారం నాడు స్థానిక కోనేరు వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ డాక్టర్ ఆసియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం పౌష్టికాహార స్టాల్‌ను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైద్యులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

వాల్మీకి మహర్షి జీవితం నేతి తరానికి ఆదర్శనీయం అని వక్తలు పేర్కొన్నారు. శ్రీశైల మండలం సున్నిపెంటలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా కాలనీలోని పోలేరమ్మ దేవాలయంలోని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి పూజలు నిర్వహించారు. అక్కడి నుండి రింగ్ పార్క్ మీదుగా వెస్ట్రన్ కాలనీ, అంబేద్కర్ సెంటరు, పాత మార్కెట్, బండ్ల బజారు మీదుగా రామాలయం వరకు బైకు, ఆటో ర్యాలీని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీశైలం ఐటీడీఏ పీవో. బి. రవీంద్రరెడ్డి, తాసిల్దార్ రాజేంద్ర సింగ్ వాల్మీకి చిత్రపటానికి రామాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ములో వాల్మీకి సంఘం అధ్యక్షులు చెన్నయ్య, కార్యదర్శి, ఎన్. మల్లికార్జున, కోశాధికారి పకీరప్ప, వాల్మీకి సంఘం ఆర్గనైజరు ఎం.కోటేశ్వరరావు, ఆటోమల్లి, ప్రభాకర్, నారాయణ, వెంకటేశ్వర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు వట్టి వెంకటరెడ్డి, భరత రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదము, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు .

పూజలో పాల్గొన్న ఐటీడీఏ పీవో. రవీంద్రారెడ్డి, తాసిల్దార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

అందరి సహకారంతో అభివృద్ధి : ఎంపిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

అందరి సహకారంతోనే మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు తెలిపారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పురోగతిని వివరించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రజలు,ప్రజాప్రతినిధుల,అధికారుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పరుస్తున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 6530 మందికి వైద్య సేవలు అందజేసారన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి ఆశీర్వాదమ్మకో ఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, ఎంపీ టీసీలు లక్ష్మిరెడ్డి, ఫయాజ్, వెంకటరాముడు, రాజేశ్వరి, షంషాద్, బేబమ్మ, షాహిదా, వివిధ గ్రామాల సర్పంచులు,తహసీల్దారు సుభద్రమ్మ,ఏఓ రంగనేతాజి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు విరాళం

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ ఉపాధ్యాయుడు యు ఎల్లనాయుడు బుధవారం కుర్చీలను విరాళంగా ఇచ్చారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావుకు ఎల్లనాయుడు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మధుసూదన్ రావు మాట్లాడారు. ఎల్ల నాయుడు 2009 నుంచి 2017 సంవత్సరం వరకు ఈ పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధించేవాడని ఆ తర్వాత మిడుతూరు మండలం తలముడిపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారన్నారు. ప్రస్తుతం ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారన్నారు.

పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 8 సంవత్సరాలు భౌతిక శాస్త్రం విద్యార్థులకు బోధించి మంచి ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందారని అన్నారు. నిత్యం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆరాటపడే ఎల్ల నాయుడు రూ 10 వేల రూపాయల విలువచేసే కుర్చీలను పాఠశాలకు విరాళంగా ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యా యులు ఎల్లనాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ మియ్య, రామలింగారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, క్రీడా శ్రీ తోకల పితామరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

4,5 సచివాలయాలు పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు : చైర్మన్

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని పాతపేటలో ఉన్న పాత మున్సిపల్ కార్యాలయం నందు 4,5 సచివాలయాలను పాత మున్సిపల్ కార్యాలయంలోకి మార్చినట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 4,5 సచివాలయాలకు సంబంధించిన ప్రజలు ఏ అవసరం ఉన్న కొత్తగా మార్చిన పాత మున్సిపల్ కార్యాలయం నకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో ప్రజలకు సేవలు సక్రమంగా అందించేందుకు కృషి చేయాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికె హరికిషన్,టౌన్ ప్లానింగ్ అధికారి అంజాద్ బాష, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పని చేస్తే గుర్తింపు

- ఐప్యాక్ సమావేశంలో వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

పార్టీ కోసం పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని వైసిపి మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంపై మండలంలోని కార్యకర్తలకు, నాయకులకు, సర్పంచి, జడ్పిటిసిలకు, సచివాలయ కన్వీనర్లకు వైసిపి మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి అధ్యక్షన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐపాక్ వారు జగన్ ఎందుకు ఆంధ్రప్రదేశ్‌కు కావాలనే విషయంపై వివరించారు. అనంతరం గ్రామాల నాయకులు సర్పంచులు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలేదని వాపోయారు. గ్రామాలలో ఓ వర్గం వారికే గుర్తింపు ఇచ్చారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్న వారికీ ప్రాధాన్యత కూడా ఇవ్వడంలేదన్నారు. సచివాలయ కన్వీనర్ల ఇన్చార్జి తెలుగు నాగరాజు మాట్లా డుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడి ఎమ్మెల్యే విజయానికి కృషి చేశామని కానీ ఎలాంటి గుర్తింపు తమకు ఇవ్వలేదని అన్నారు. ఈసారైనా అధిష్టానం మంచి అభ్యర్థులను ఎంపిక చేయాలన్నారు. ఎల్వీ రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో టిడిపి వాళ్లకే పని చేసి పెట్టారని, పార్టీ కోసం కష్టపడే వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. అనంతరం వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ గడచిన కాలంలో తప్పిదా లను అధిష్టానానికి తీసుకెళ్తానని అసమానతలు లేకుండా పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త గట్టిగా కృషి చేయాలన్నారు. ఈసారి పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పనిసరిగా ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, చెలిమిల్ల సర్పంచ్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్, రుద్రవరం సర్పంచ్ రామస్వామి, మిట్ట కందల సర్పంచ్ చింతల నారాయణ, వేంపేట సొసైటీ డైరెక్టర్ గోపాల్, నాయకులు చౌడయ్య, వెంకటేశ్వర రెడ్డి, బంగారు బాష, జబ్బార్, బాల సుబ్బారెడ్డి, అంబయ్య, ప్రభాకర్, మధుసూదన్ రావు, మధుసూదన్ రావు,ఎల్ల గౌడ్ శ్రీనివాసులు, శేషు, లింగస్వామి, ఓబన్న గౌడ్,రాజశేఖర్, దేవదాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి

మాట్లాడుతున్న ఎంపీడీవో మేరీ

'యువత సమాజానికి ఉపయోగపడాలి'

ప్రజాశక్తి - కొత్తపల్లి

యువత సమాజానికి ఉపయోగపడేలా ఎదుగుతూ సమాజంలో మహిళలపై జరిగే అత్యాచారాలను అరికట్టాలని ఎంపీడీవో మేరీ, ఎస్సై హుస్సేన్ బాష, డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దురా జీవితం ముద్దురా, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణతో ఎదగాలన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిం చడంతోపాటు అవగాహన కల్పించడం విద్యార్థుల అదృష్టం అన్నారు. ఎస్ఎఫ్ఐ బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఏఎస్ఐ బాబాఫక్రుద్దీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ సాయి, లింగేష్, గంగాధర్, శివమణి, హైస్కూల్ కేజీబీవీ శ్రీ రాజరాజేశ్వరి విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - ప్యాపిలి

ఉమ్మడి కర్నూల్ జిల్లా హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచి అండర్ 17 బాలికల విభాగంలో మండలంలోని ఏనుగుమర్రి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పి రుత్విక ప్రసన్న, అండర్ 14 బాలికల విభాగంలో ఎం మనీషా బాలుర విభాగంలో యు గణేష్, బి వరుణ్ నాయుడు ఎంపికయ్యారని ఇన్చార్జి హెచ్ఎం బుజ్జన్న తెలిపారు. రాష్ట్రస్థాయిలో పోటీలలో గెలిచి పాఠశాలకు గుర్తింపు తేవాలని హెచ్ఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దయ్య,మారతమ్మ, సోనీ, నాగ ఆంజ నేయులు, కృష్ణా నాయక్,ఉమాదేవి, సాలయ్య, పిడి పాల్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

ఈనెల 8వ తేదీ నిర్వహించే విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ అధ్యక్షుడు టి. మల్లికార్జున కోరారు. బుధవారం ఆయన సున్నిపెంటలో ఏఐటియుసి కార్యాలయంలో మాట్లాడారు. విశాఖ ఉక్కు ప్రైవేటికరణకు నిరసనగా, కడప స్టీల్ ప్లాంట్ తక్షణమే నిర్మాణం చేపట్టాలని విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రాజు, శ్రీనివాసులు, దానేలు,శివ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న పిడిఎస్‌యు నేతలు

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - బేతంచెర్ల

సమయపాలన పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై సంబంధిత విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు నంద్యాల జిల్లా అధ్యక్షుడు కే పవన్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంఈఓ కార్యాల యం నందు జూనియర్ అసిస్టెంట్ సురేష్‌కి వినతిపత్రం అందజేశారు.ఉదయం 6:00 నుండి సాయంత్రం 7:00 వరకు క్లాస్‌లు నిర్వహించడం వలన విద్యార్థులకు ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రవి,విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సునీత ఆదేశాల మేరకు జంతు శాస్త్ర విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నందికొట్కూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు రక్త గ్రూపు, హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర ఉపన్యాసకులు రామకృష్ణయ్య, వ్యాయామ అధ్యాపకులు ఆసిఫ్ బాషా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

ఎ.యస్.నెం.14/2022

యస్. నరేంద్రగౌడు వగైరా.
...అప్పీలెంట్లు (ఆర్-5,ఆర్-6 ఇన్ ఐ.పి)

- ఎదురు -

యన్. శివయ్య వగైరా. ...రెస్పాండెంట్లు

7వ రెస్పాండెంటుకు అప్పీలు నోటీసులు

(7) బి.పక్కీరమ్మ అలియాస్ జి.పవిత్ర భర్త పెద్దబాబు, బన్నూరు గ్రామము, జూపాడు బంగ్లా మండలం, కర్నూలు జిల్లా (ప్రస్తుతం నంద్యాల జిల్లా)

పై నెంబరు అప్పీలులో అప్పీలెంట్లు (ఆర్-5,ఆర్-6) నందికోట్కూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐ.పి.నెం.15/2016లో 06-12-2019వ తేదీన తీర్పుపైన (ఆర్-5,ఆర్-6) అప్పీలు చేసినారు. ఇందులో 7వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్న యెడల 24-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అప్పీలు మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

జె.లక్ష్మీనారాయణ,
అప్పీలెంట్ల పరం అడ్వకేటు,
కర్నూలు.